# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 124 | హైదరాబాద్ | సోమవారం 03-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

## మెక్సికో సూపర్ మార్కెట్లో పేలుడు.. 23 మంది మృతి

## నేటి భారతం

- సమర్థులుగా గుర్తింపు సాధించాలంటే కొన్ని పాటించాలి..
- నీకు విలువ లేని చోటుకు వెళ్ళకు.. అలాగే అబద్ధం చెప్పే చోటుకి వెళ్ళకు..
- మరీ ముఖ్యంగా కలహం ఉన్నచోటికి వెళ్ళకు.. సోమరులు నివసించే చోటుకి అసలు వెళ్ళవద్దు..
- అధర్మం జరిగే చోటకి దూరంగా ఉండటం మంచిది..
- నీకు అవసరమైన సమయంలో సహాయం చేయని బంధుమిత్రుల వద్దకు వెళ్ళకు..
- నీఆదర్శాలకు రాజీ పడే చోటకు..
  ఇక జూదం, మద్యం, కామం, ఆధిపత్యం చలాయించే చోటుకి .ఈర్ష్య అనే మహమ్మారి నిండిన చోటకు..
  అవమానం జరిగే చోటకు..
  జ్ఞానాన్ని అవమానించే చోటకు..
  అధర్మ పరిపాలన చేసే రాజు దగ్గరకు...
  నీ సిద్ధాంతాలకు వంగవలసి వచ్చిన చోటికి అసలు వెళ్ళకు..


– కౌటిల్య విష్ణు గుప్త

## దమ్ముంటే
# ఆ పథకం ఆపండి..
### సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు
- దమ్ముంటే సన్నబియ్యం పథకం ఆపి చూడాలని సీఎంకు సవాల్
- సన్నబియ్యం పథకం కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం
- మజ్లిస్ ఓట్ల కోసమే బీజేపీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం
- ఓటర్లను బెదిరిస్తున్నారంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు
- రాష్ట్రానిది కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమేనని వ్యాఖ్య

11లో





11లో

## ఇస్రో ఖాతాలో...
# బాహుబలి విజయం
### సీఎంఎస్03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్

- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లిన LVM3-M5 రాకెట్
- భారత నావికాదళానికి చెందిన CMS-03 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో



# ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ
### ఎర్రన్నాయుడికి చంద్రబాబు నివాళి

- ఆయన ఉన్నత విలువలకు ప్రతిరూపమన్న సీఎం
- ఉత్తమ పార్లమెంటేరియన్ గా నిలిచారని వ్యాఖ్య
- చివరి శ్వాస వరకూ బడుగుల అభివృద్ధికి పాటుపడ్డారన్న నారా లోకేశ్

11లో




# కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఉద్యోగాలు

11లో

మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఉద్యోగాల భర్తీ


## హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

11లో



# మైక్రోసాఫ్ట్ లో కొత్త ఉద్యోగాలు
### సత్య నాదెళ్ల కీలక ప్రకటన

- గతేడాది భారీగా ఉద్యోగులను తొలగించిన మైక్రోసాఫ్ట్
- మళ్లీ నియామకాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న సంస్థ
- ఈసారి పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పైనే ఫోకస్
- తమ ఉద్యోగుల సంఖ్య పెంచుతామని ప్రకటించిన సీఈవో సత్య నాదెళ్ల
- ఏఐతో తక్కువ మందితో ఎక్కువ పని సాధిస్తామని వెల్లడి
- భారీ ఉద్యోగ కోతల తర్వాత కొత్త నియామకాల ప్రకటన



# హైడ్రా తన లక్ష్యాన్ని చేరుకుందా..?



హైడ్రా ఏర్పాటు కాగానే, తెలంగాణ ప్రజానీకంలో ఒకరకమైన ఆనందంతో కూడిన ఆలోచనలు పురుడుపోసుకున్నాయి.. ప్రభుత్వ భూములను, ఆక్రమిత చెరువులను, కుంటలను, మూసీని రక్షించేందుకు నడుం కట్టడంతో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి.. రంగనాథ్ కమిషనర్ గా తనదైన శైలిలో దూసుకుని పోతుండటంతో దురాక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి.. ఆక్రమణదారులు ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని రంగనాథ్ ప్రకటించడంతో అందరిలోనూ ఆందోళన కలిగింది.. ప్రజల్లో ఒక ఉత్కంఠ చెలరేగింది.. మొదట్లో నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత, మరో రెండు మూడు అక్రమ కట్టడాలను కూల్చివేయడం.. చెరువుల ఆక్రమణలను తొలగించడం చేయడంతో హైడ్రాపై అందరికీ నమ్మకం పెరిగింది.. ఎప్పుడైతే మూసీ పరివాహక ప్రాంతాలలోని నిరుపేదల నివాసాలను తొలగించిందో.. అప్పుడే విపక్షాలు విమర్శలు కురిపించడం మొదలు పెట్టాయి.. అదే సమయంలో పెద్ద పెద్ద రియల్టర్ల పై శీతకన్ను వేయడంతో ఈ విమర్శలు మరింతగా ఉధృతం అయ్యాయి.. హైడ్రా కేవలం సామాన్యులనే టార్గెట్ చేస్తోందని, బడాబాబుల జోలికి వెళ్లలేకపోతోందని పలువురు విమర్శకులు కూడా బహిరంగంగానే దాడులు ప్రారంభించారు.. దీంతో చెరువుల పరిరక్షణ అంటూ హైడ్రా కొత్తరాగం అందుకోవడం కూడా జరిగింది.. కొందరి దగ్గర లంచాల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారని కూడా విమర్శలు వచ్చాయి.. ఈ క్రమంలో హై కోర్టు కూడా హైడ్రా మీద అక్షింతలు వేయడం కలకలం రేపింది.. దీనిపై హైడ్రా రంగనాథ్ వివరణ కూడా ఇచ్చుకోవాల్సి వచ్చింది..

- కేవలం చిన్నస్థాయి వారిపైనే ప్రతాపం చూపిస్తోంది
- వాసవి, వరిటెక్స్ లాంటి బడా సంస్థల వైపు ఎందుకు చూడలేకపోతోంది?
- పేదల ఇండ్లను కూల్చివేసి ఏమి సాధించింది?
- మూసీ ప్రక్షాళన అంటూ ఇప్పటివరకు ఏమి చేసింది?
- చెరువులను, కుంటలను రక్షిస్తామంటూ మరో ఎత్తుగడ
- కొన్ని ఆక్రమణలను వెలికితీసి సంచలనం సృష్టించింది
- ప్రభుత్వ ఆస్థులను కొంతమేర కాపాడగలిగింది.!
- చెరువుల పరిరక్షణలో విజయం సాధించిందా !
- హైడ్రా చరిత్రలో బతుకమ్మ కుంటను బాగుచేయడం మరో విజయం
- కొన్ని తప్పిదాలతో హైకోర్టు అక్షింతలు వేయడం మైనస్
- అసలు హైడ్రా ఏర్పాటుపై ముఖ్యమంత్రి ఉద్దేశ్యం ఏమిటి?

12లో



భారత శక్తి®

# టాలీవుడ్ లో రివ్యూ మాఫియా

కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి.. కొన్ని నెలల పాటు కష్టపడిన సినిమాకు.. ఎవరో ఎక్కడో కూర్చొని.. దానికి నెగటివ్ లేబుల్ అంటించేసి.. ఇంటర్నెట్, వెబ్ సైట్లు, సోషల్ మీడియా ద్వారా స్ప్రెడ్ చేసి.. సినిమాని కిల్ చేస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయ్. కే-ర్యాంప్ మూవీ ప్రొడ్యూసర్ రాజేశ్ దండా.. తన కే-ర్యాంప్ మూవీపై.. ఓ వర్గం ఫేక్ ప్రచారం చేస్తోందని.. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వెబ్‌సైట్‌ని ఉద్దేశించి.. స్టేజీ మీదే ఆగ్రహంతో ఊగిపోయారు. సినిమాని తొక్కాలని చూస్తున్నారని.. ఇలాంటోళ్లని నడిరోడ్డు మీద ఉరి తీయాలని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మిత్రమండలి మూవీ నిర్మాత బన్నీవాసు. ఇటీవలే.. మిత్రమండలి మూవీ ఈవెంట్‌లో నిర్మాత బన్నీ వాసు చేసిన కామెంట్స్ కూడా వైరల్ అయ్యాయి. తనని తొక్కాలని చూస్తున్నారని.. వాళ్లెవరూ తన వెంట్రుక కూడా పీకలేరని వార్నింగ్ ఇచ్చారు. ఒక సినిమాని తొక్కేస్తే.. ఇంకో సినిమా ఆడుతుందనే భ్రమలు పనికిరావన్నారు. నాగవంశీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా రివ్యూలపై రియాక్ట్. ఆ మధ్య ప్రొడ్యూసర్ నాగవంశీ కూడా ఈ వెబ్ సైట్లు, సోషల్ మీడియా రివ్యూలపై రియాక్ట్ అయ్యారు. ఈ రివ్యూలే.. సినిమా సక్సెస్, ఫెయిల్యూర్‌ని డిసైడ్ చేస్తున్నాయన్నారు. చివరికి.. బుక్ మై షో యాప్‌లో లైకులకు కూడా డబ్బులిస్తున్నామన్నారు. యూట్యూబ్‌లో ట్రైలర్లకు వ్యూస్ పెంచుతున్నామన్నారు. కొందరు రివ్యూయర్లని ఉద్దేశిస్తూ.. తన సినిమాకు ప్రమోషన్ చేయొద్దని, రివ్యూలు రాయొద్దని కోరారు. అప్పట్లో.. నాగవంశీ వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయ్. సినిమాకు పాజిటివ్ రివ్యూ చెప్పేందుకు డబ్బులు డిమాండ్. ఈ మధ్యకాలంలోనే.. ఓ యూట్యూబ్ రివ్యూయర్.. తమ సినిమాకు పాజిటివ్ రివ్యూ చెప్పేందుకు డబ్బులు డిమాండ్ చేశాడని.. వర్జిన్ బాయ్స్ మూవీ ప్రొడ్యూసర్ రాజా దారపునేని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రేక్షకులు ఇలాంటి రివ్యూలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అప్పట్లో.. ఈ వ్యవహారం కూడా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇలా.. ఈ ఏడాదిలో.. ఈ రివ్యూల టాపిక్.. ఫిల్మ్ ఇండస్ట్రీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా.. చిన్న సినిమాలు, కాస్త ఎక్కువ బడ్జెట్‌తో తీసిన సినిమాల విషయంలోనే ఇలా జరుగుతోంది. సినిమా రిలీజైన మొదటి రోజే వచ్చే రివ్యూలు, సోషల్ మీడియా, యూట్యూబర్లు, వెబ్ సైట్ రివ్యూలు.. ఆడియెన్స్‌ని బాగా ప్రభావితం చేస్తున్నాయనే ఆందోళన నిర్మాతలు వ్యక్తం చేస్తున్నారు. మంచి రివ్యూలు వస్తే.. మౌత్ టాక్ త్వరగా వ్యాపించి.. సినిమా కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో.. నెగటివ్ రివ్యూలు వస్తే.. దాని ఎఫెక్ట్ భారీగా ఉంటుందని నిర్మాతలు చెబుతున్నారు. అది.. కలెక్షన్లను భారీగా దెబ్బతీసి, సినిమా ఫ్లాప్ అయి.. తామెంతో నష్టపోతున్నామని చెబుతున్నారు నిర్మాతలు. దీనిని అదునుగా చేసుకొని.. ఇండస్ట్రీలోనే కొందరు తమ సినిమాలను తొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని.. చిన్న నిర్మాతలు బహిరంగంగానే వేదికలపై తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. దాంతో.. ఈ వ్యవహారం ఇప్పుడు టాక్ ఆఫ్ ది టాలీవుడ్‌గా మారిపోయింది. ముఖ్యంగా కొన్ని వెబ్‌సైట్‌లు, యూట్యూబ్ ఛానెళ్లు.. సినిమాకు అనుకూలమైన రేటింగ్, రివ్యూ ఇచ్చేందుకు.. నిర్మాతల దగ్గర డబ్బులు డిమాండ్ చేస్తున్నారని.. బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. డిమాండ్ చేసినంత ఇవ్వకపోతే.. కావాలనే నెగటివ్ రివ్యూలు ఇస్తున్నారని తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. ఇంకొందరు రివ్యూయర్లు.. సినిమా చూడకుండానే, పబ్లిసిటీ కోసం అతి చేసి.. తప్పుడు సమాచారం, అనవసరమైన విమర్శలతో రివ్యూలు ఇస్తున్నారని.. ఇది ఫిల్మ్ ఇండస్ట్రీకి ఎంతో నష్టం కలిగిస్తోందని.. నిర్మాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వెబ్ సైట్లు.. కేవలం చిన్న సినిమాలపైనే దృష్టి పెట్టి, పెద్ద సినిమాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని.. దీని వల్ల తమకెంతో అన్యాయం జరుగుతోందని వాపోతున్నారు. డబ్బు కోసం పాజిటివ్ రివ్యూలు ఇచ్చేందుకు, ఇవ్వకపోతే.. నెగటివ్ రివ్యూలతో సినిమా వసూళ్లను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న వారిని.. రివ్యూ మాఫియాగా చెబుతున్నారు. బెదిరించి.. తమను బ్లాక్‌మెయిల్ చేసిన వారిపై కొందరు నిర్మాతలు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. ఏదేమైనా.. కొత్తగా రిలీజయ్యే సినిమా చూడాలా? వద్దా? అనే ఊగిసలాడే ఓ వర్గం ప్రేక్షకులపై మాత్రం.. ఈ రివ్యూల ఇంపాక్ట్ గట్టిగానే ఉందనేది మాత్రం వాస్తవం. అందువల్లే.. తాము నష్టపోతున్నామని చిన్న నిర్మాతలు ఇంత ఆవేదన వ్యక్తం చేస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. ఓ సినిమా హిట్ అవ్వాలన్నా.. ఫట్ అవ్వాలన్నా.. దానిని డిసైడ్ చేసేది.. పబ్లిక్ టాకే. అయితే.. ఇప్పుడు రివ్యూలు కూడా సినిమా ఫ్యూచర్‌ని డిసైడ్ చేస్తుండటమే ఇండస్ట్రీపై ఎఫెక్ట్ పడుతుందోనే చర్చ జరుగుతోంది. వెబ్‌సైట్స్, మీమ్స్, ట్రోల్స్, హ్యాష్ ట్యాగ్స్.. ఇలా ప్రతీది.. సినిమా రిజల్ట్‌పై ఎంతో కొంత ఇంపాక్ట్ చూపుతున్నాయ్. వాస్తవానికి.. ఒకప్పటితో పోలిస్తే.. ఆరేడు ఏళ్ల నుంచే.. ఈ రివ్యూ ట్రెండ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో.. సినిమా రివ్యూలు అంటే.. జస్ట్ ఓవర్సీస్ మార్కెట్ వరకే పరిమితమయ్యేవి. కానీ.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో.. మూవీ రివ్యూలు, వెబ్‌సైట్లు, ట్రోలింగ్స్, మీమ్స్.. ఇలా అన్నీ ఓ మాఫియాలా క్రియేట్ చేయబడ్డాయి. కొత్తగా వచ్చిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబ్ రివ్యూయర్లు, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్, మీమ్ పేజీలు.. ఇలా అంతా బ్లాక్ మెయిల్ చేసేదాకా వచ్చాయ్ పరిస్థితులు. వీళ్లలో.. కొందరిపై.. ఒకరిద్దరు నిర్మాతలు పోలీసు కేసులు కూడా పెట్టారు. అయోమయానికి గురిచేస్తున్న పీఆర్ టీమ్‌లు. నిజం చెప్పాలంటే.. ఇండస్ట్రీలో పక్క సినిమాలను తొక్కేసేందుకు ప్రయత్నిస్తున్నారనే అపవాదు ఎప్పటి నుంచో వినిపిస్తోంది. ప్రతివారం 4 నుంచి 6 సినిమాలు రిలీజవుతుంటాయ్. కొందరు ప్రొడ్యూసర్లు, హీరోలు.. తమ సొంత డిజిటల్ పీఆర్ సిస్టమ్‌తో.. ట్రైలర్లకు నెగటివ్ కామెంట్లు, డిస్ లైక్స్ లో రేటింగ్స్, బుక్ మై షో యాప్‌లో లైక్స్, రేటింగ్స్, ట్విట్టర్ హ్యాండిల్స్ ద్వారా నెగటివ్ క్యాంపెయిన్, పెయిడ్ హ్యాష్ ట్యాగ్స్ ట్రెండింగ్ లాంటివాటన్నింటికి.. డబ్బులిచ్చి మరీ పక్క సినిమాని తొక్కడం.. ఈ మధ్యకాలంలో ఇండస్ట్రీలో కామన్ అయిపోయిందనే చర్చ జరుగుతోంది. ఇంతేకాదు.. కొందరైతే ఫేక్ కలెక్షన్ పోస్టర్లు కూడా వేసి.. హీరో ఫ్యాన్స్‌ని, ప్రొడ్యూసర్లని, మూవీ టీమ్‌ని.. అయోమయానికి గురిచేస్తున్నారు. ఇదంతా.. కొన్ని పీఆర్ టీమ్‌లు ఆడుతున్న గేమే ఇదంతా అనే టాక్ వినిపిస్తోంది. కావాలనే.. ఇదంతా చేయిస్తున్నారని ప్రొడ్యూసర్లు అంటున్నారు. తమ సినిమాతో పాటు ఒకేవారం రిలీజయ్యే సినిమాని.. రేసులో లేకుండా చేసేందుకు.. అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. ఓ వెబ్‌సైట్‌లో.. సినిమా యాడ్ డిస్ ప్లే కావాలంటే.. 60 వేలు అని, సినిమా ప్రమోషన్ ఆర్టికల్ రాస్తే 20 వేలు అని, ప్రీమియర్ షోలకు వెళ్లి.. స్పెషల్ రివ్యూ రాస్తే.. లక్ష దాకా సమర్పించుకోవాలని చెబుతున్నారు నిర్మాతలు. సోషల్ మీడియాలో సినిమా రివ్యూ పోస్ట్ చేసేందుకు కూడా 25 వేలు తీసుకుంటున్నారట. ఫస్ట్ హాఫ్ రివ్యూకు 20 వేలు, సెకండాఫ్ రివ్యూ కాస్త ఆలస్యంగా ఇచ్చేందుకు 30 వేలు ఇస్తున్నారట. ఇవన్నీ కాకుండా.. ఆ వెబ్‌సైట్ యాజమాన్యానికి.. సినిమా నిర్మాత లక్ష రూపాయల కవర్ పంపించాల్సిన పరిస్థితి ఉందంటున్నారు. అయితే.. ప్రొడ్యూసర్లు కూడా ఈ ట్రెండ్‌ని ఎంకరేజ్ చేస్తున్నారు. రివ్యూలు చెప్పేవాళ్లు, రాసేవాళ్లు డిమాండ్ చేసినంత డబ్బులు ఇస్తున్నారు.

# మహిళా సంఘాలకు సాధికారత దిశగా అడుగులు

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

దేశంలోనే అత్యధిక మహిళా పొదుపు సంఘాలు ఉన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కీలక నిర్ణయాలు తీసుకునేలా చర్యలు తీసుకుంటోంది. మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన అడుగు వేస్తోంది. పొదుపు సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెప్మా డ్వాక్రా సభ్యుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. మహిళా సంఘాలకు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా అత్యాధునిక డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. వారికి సులభతరమైన రుణాల మంజూరు చేయనున్నారు. మార్కెటింగ్ కోసం బ్రాండింగ్ రూపొందిస్తారు. సంపూర్ణ పారదర్శకతను అందించే వాట్సప్ సేవలతో ఒక సమగ్ర ప్యాకేజీ సిద్ధం చేశారు. మహిళల వ్యాపారాలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా, వారి ఉత్పత్తులు ఈ-కామర్స్ వేదికలపై అమ్ముడుపోయేలా పథకాలకు రూపకల్పన చేస్తున్నారు. సాధారణంగా స్వయం సహాయక బృందాలు కేవలం పొదుపు, పరస్పర రుణాలు తీసుకోవడంపై దృష్టి పెడతాయి. కొత్త ప్లాన్ ప్రకారం ప్రతి సంఘ సభ్యురాలు తమ వ్యాపార సామర్థ్యాన్ని పెంచుకోవడానికి వీలుగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడే 8 రకాల సేవల్ని మెప్మా అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. అందులో అత్యంత ప్రత్యేకమైనది 'ప్రజ్ఞ వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ'. ఈ అకాడమీ ద్వారా మహిళా సభ్యులకు డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అత్యంత కీలకమైన అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ మొత్తం 12 రకాల ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల రూపంలో అందుబాటులో ఉంది. 21వ శతాబ్దంలో వ్యాపారం చేయాలంటే డిజిటల్ నైపుణ్యాలు చాలా అవసరం. డబ్బును నిర్వహించడం, ఆన్‌లైన్‌లో మార్కెట్ చేయడం, నగదు లావాదేవీల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన ఉండాలి. వారు కేవలం చిన్న యూనిట్‌లను నడపడమే కాక, ఆధునిక వ్యాపార ప్రపంచానికి సరితూగేలా తీర్చిదిద్దడం ఈ 'ప్రజ్ఞ' లక్ష్యం. ఈ ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేయడం ద్వారా, సంఘ సభ్యులు స్వయం ఉపాధికి



సంబంధించిన 12 రకాల అవకాశాలను అందిపుచ్చుకునే వీలుకలుగుతుంది. శిక్షణతోనే ఈ పథకం ఆగడం లేదు. శిక్షణ పూర్తయిన వెంటనే, మహిళా పారిశ్రామికవేత్తలకు తమ వ్యాపారాలను స్థాపించడానికి వీలుగా బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారు. ఈ రుణాలను ఉపయోగించి యూనిట్లు స్థాపించిన మహిళ, కనీసం పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడేలా కార్యక్రమాన్ని రూపొందించారు. అంటే, లక్ష మంది పారిశ్రామికవేత్తలు తయారైతే, వారు ప్రత్యక్షంగా పది లక్షల మందికి ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుంది. మహిళా సంఘాల సభ్యులు తయారు చేసే ఉత్పత్తులకు తరచుగా ఎదురయ్యే అతిపెద్ద సమస్య మార్కెటింగ్. నాణ్యమైన బ్రాండింగ్ లేకపోవడం కూడా ఇబ్బందిగా ఉంటోంది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ప్రభుత్వం 'అవని బ్రాండింగ్ మాన్యువల్' అనే ప్రత్యేక విధానాన్ని రూపొందించింది. 'అవని' ద్వారా మెప్మా సభ్యుల ఉత్పత్తులన్నింటికీ ఈ-కామర్స్ వేదికలపై ఒకే రకమైన బ్రాండింగ్, ప్యాకింగ్ విధివిధానాలు రూపొందించారు. ఈ కొత్త విధానం ద్వారా మహిళల ఉత్పత్తులు ఒక ప్రొఫెషనల్ లుక్‌ను సంతరించుకోనున్నాయి. ఇలా చేయడం వల్ల ఆ ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు వస్తుంది. ఒకే రకమైన బ్రాండ్‌తో మార్కెట్‌లోకి వెళ్లడం వల్ల, వినియోగదారుల్లో కూడా ఆ ఉత్పత్తులపై విశ్వాసం పెరుగుతుంది. ఫలితంగా మంచి గుర్తింపు లభిస్తుంది. వ్యాపార ఆలోచనలను పెంపొందించేందుకు 'లైవ్‌లీహుడ్ ప్రమోషన్స్' పేరుతో ఒక ప్రచార పుస్తకాన్ని సైతం ప్రచురించారు. పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులు సులభంగా ప్రారంభించదగిన వివిధ వ్యాపార ఆలోచనలు ఇందులో ఉంటాయి. ఇప్పటి వరకు ప్రజలకు 'మన మిత్ర వాట్సప్ సేవలను' అందుబాటులో ఉన్నాయి. ఇందులో మహిళా సంఘాలకు కావాల్సిన వివరాలను పొందుపరుస్తున్నారు. ఇదో కీలకమైన మైలురాయిగా మారనుంది. ఈ వాట్సప్ సేవ ద్వారా, సంఘ సభ్యులు తమ వివరాలను ఎప్పుడైనా, ఎక్కడైనా తెలుసుకోవచ్చు. వారి పొదుపు, అప్పు, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ వివరాలు, సంఘాల ఆడిట్ నివేదిక వివరాలు కూడా ఈ 'మన మిత్ర' వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. దీనివల్ల పారదర్శకత పెరుగుతుంది. సభ్యుల్లో విశ్వాసం పెరుగుతుంది. తమ ఆర్థిక స్థితిపై పూర్తి అవగాహన ఉండటం వల్ల, మహిళలు తమ వ్యాపార నిర్ణయాలను మరింత పకడ్బందీగా తీసుకోగలరు. ప్రేరణా సఖి, లీప్ పుస్తకంఒక పథకం విజయం సాధించాలంటే, మార్గదర్శకత్వం, స్ఫూర్తి తప్పనిసరి. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రెండు ప్రత్యేక డాక్యుమెంటేషన్ ప్రక్రియలను చేపట్టింది. ఇందులో విజయం సాధించిన వారి వివరాలు, వారి కేస్ స్టడీని చెప్పనున్నారు. ప్రేరణ సఖి వీటి ద్వారా సంఘాల సభ్యుల్లో అత్యున్నత వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళల విజయగాథలను ప్రచురిస్తారు. ఈ విజయగాథలను మిగతా సభ్యులకు చెప్పడం ద్వారా స్ఫూర్తి పొంది, తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోగలరు. లీప్ బుక్ ఈ పుస్తకం ద్వారా జీవనోపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకున్న మహిళల వివరాలు అందజేస్తారు. ఆడిట్ నివేదికలను ఇందులో నమోదు చేస్తారు. ప్రభుత్వం పథకం అమలు తీరును నిరంతరం పర్యవేక్షించడానికి వీలుంటుంది. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, డిజిటల్ శిక్షణ, సాంకేతిక పారదర్శకత, ఈ-కామర్స్‌కు అనుగుణంగా బ్రాండింగ్ , సంస్థాగత శిక్షణ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా, ప్రభుత్వం మహిళా సాధికారతకు కొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. దీంతో రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చిత్రాన్ని మార్చగలదని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

# 5,250 కోట్ల నష్టం

## 4,794 కిలోమీటర్ల మేరకు రోడ్లు

## 1.38 లక్షల హెక్టార్లలో పంటలకు నష్టం

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

మొంథా తుఫానుతో కలిగిన నష్టంపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి నివేదిక అందించింది. తుఫాను వలన కలిగిన నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించిన ఏపీ ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వానికి నివేదిక



అందజేసింది. తుఫాను కారణంగా రూ.5,244 కోట్ల మేర నష్టం కలిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. 4,794 కిలోమీటర్ల మేరకు రోడ్లు దెబ్బతిన్నాయని.. . 1.38 లక్షల హెక్టార్లలో పంటలకు నష్టం జరిగిందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర బృందాలను రాష్ట్రానికి



పంపించి.. ఏపీకి సాయం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొంథా తుఫాను వణికించింది. ప్రభుత్వం ముందస్తుగా చేపట్టిన చర్యలతో ప్రాణనష్టం లేకుండా బయటపడినప్పటికీ.. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. మొంథా తుఫాను నష్టంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక నివేదిక రూపొందించింది. ఈ ప్రాథమిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఏపీ ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక నివేదిక ప్రకారం మొంథా తుఫాను బీభత్సంతో ఏపీలో రూ.5,244 కోట్ల మేర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని 249 మండలాలపై తుఫాను ప్రభావం చూపించింది. 1434 గ్రామాలు, 48 పట్టణాలపై మొంథా తుఫాను ప్రభావం పడినట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. మరోవైపు మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం బృందాలను పంపాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తక్షణ సాయం చేయాలని సీఎస్ ఈ నివేదికలో కోరారు. మరోవైపు మొంథా తుఫాను కారణంగా 17 శాఖల్లో రూ.5,244 కోట్లు నష్టం వచ్చిందని నివేదికలో పేర్కొన్నారు. తుఫాను కారణంగా161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందని.. 4,794 కిలోమీటర్ల మేరకు రహదారులు దెబ్బతిన్నాయని కేంద్రానికి నివేదించారు. 1.38 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని.. సుమారుగా రూ.829 కోట్ల నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఆక్వారంగంలో రూ.514 కోట్ల నష్టం జరిగినట్లు అంచనా వేశారు. నీటిపారుదలశాఖకు రూ.234 కోట్లు, ఉద్యానవన పంటలకు రూ.40 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. అలాగే కరెంట్ స్తంభాలు నేలకూలడం. విద్యుత్ వైర్లు తెగిపోవటం వంటి కారణాలతో విద్యుత్‌శాఖకు రూ.19 కోట్ల నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశారు. అలాగే తుఫాను కారణంగా 23 జిల్లాల 3,045 ఇళ్లు ధ్వంసమయ్యాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. మొంథా తుఫాన్ తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా పంట పొలాలు.. ఎక్కడెక్కడ నీట మునిగాయో గుర్తించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో 24 గంటల్లోగా మొత్తం నీటిని మళ్లించాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారపంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలని.. అందుకు అనుగుణంగా తగిన విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మొంథా తుఫాన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్రానికి వెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అలాగే తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని సన్మానించాలని అధికారులకు నిర్దేశించారు. ఈ నేపథ్యంలోనే.. అధికారులు ప్రాథమిక నివేదిక రూపొందించి.. కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు.

==============

# బస్సు ప్రమాద బూడిదకు డిమాండ్

కర్నూలు, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేసముద్రం మండలం ఇంటి కన్నె వద్ద గోల్కొండ ఎక్స్ ప్రెస్ ప్రమాదవశాత్తు పట్టాలు తప్పింది. నాటి ఈ ప్రమాదంలో చాలామంది చనిపోయారు. దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో అత్యంత ఘోరమైన ప్రమాదంగా ఇది నిలిచిపోయింది. ప్రమాదం జరిగిన తర్వాత.. అక్కడ ఆ ప్రాంతం మొత్తం భీతావహంగా మారిపోయింది. ప్రమాదం జరిగిన తర్వాత కొంతమంది వ్యక్తులు అక్కడి మృతహాల మీద బంగారాన్ని తీసుకెళ్లారు. నగదును పట్టుకెళ్ళారు. వాస్తవానికి జరిగిన ప్రమాదంపై ఎంతో కొంత సానుభూతి చూపించాల్సిన చోట.. మనుషులుగా ప్రవర్తించాల్సిన చోట.. చుట్టుపక్కల వారు రాక్షసులుగా మారిపోయారు. అవకాశవాదులుగా రూపాంతరం చెంది.. సాటి మనుషులను చూడకుండా డబ్బు, బంగారం దోచుకున్నారు. అప్పట్లో ఈ సంఘటన సంచలనం సృష్టించింది.

ఇక ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా టేకురు ప్రాంతంలో వేమూరి ట్రావెల్స్ కు చెందిన ఓ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 20 మంది దాకా చనిపోయారు. చాలామంది గాయపడ్డారు. అగ్ని




ప్రమాదం జరిగినప్పుడు బస్సులో ప్రయాణిస్తున్న 20మంది సజీవ దహనమయ్యారు. ఈ ఘటన జరిగిన తర్వాత ఏపీ ప్రభుత్వం నియమించిన దర్యాప్తు బృందం ఈ కేసును విచారిస్తోంది. బస్సులో ఉన్న మాంసపు ముద్దలకు పోస్టుమార్టం నిర్వహించింది. డీఎన్ఏ పరీక్షల ఆధారంగా వారి వారి బంధువులకు వాటిని అప్పగించింది. ఈ ఘటన జరిగిన తర్వాత బస్సు ఉన్న ప్రాంతంలో కొంతమంది ఆటోలో వచ్చి వెళు న్నారు. రావడం మాత్రమే కాదు అక్కడ ఉన్న బూడిదను బస్తాలలో ఎత్తుకుపోతున్నారు. దీనికి ప్రధాన కారణం మృత దేహాలు కాలిపోయిన తర్వాత వారు ధరించిన బంగారం, ఇతర ఆభరణాలు అందులో ఉంటాయని వారు భావిస్తున్నారు. ఆ ఆశతోనే ఆ బూడిదలో వెతుకులాట ప్రారంభిస్తున్నారని తెలుస్తోంది. బూడిదను సంచుల్లో తీసుకెళ్లి సమీపంలో ఉన్న ఒక నీటి కుంట వద్ద కడుగుతున్నారు. అయితే ఇందులో కొంతమందికి బంగారం లభించినట్టు తెలుస్తోంది. అయితే దీనికి సంబంధించిన ఫోటోలు.. వీడియోలు సోషల్ మీడియా ద్వారా ప్రముఖంగా ప్రసారం కావడంతో రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చనిపోయిన వ్యక్తుల మీద సానుభూతి కూడా చూపించకుండా.. బూడిదలో కూడా బంగారాన్ని సేకరించడం దారుణమని కొందరు పేర్కొంటుంటే.. ఇంకొందరేమో ఆ బూడిద ఎలాగైనా వృధాగా పోవాల్సిందే కదా అని వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ సంఘటన మనుషుల్లో ఉన్న స్వార్థాన్ని బయటపెడుతోంది

# మెగా బ్రదర్స్ మధ్య రాజకీయ విభేధాలు

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

మెగా బ్రదర్స్ మధ్య విభేదాలు వచ్చాయా? గొడవలు జరుగుతున్నాయా? ఈ వార్తల్లో నిజం ఎంత? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. మెగా బ్రదర్స్ అంటే ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ముగ్గురు మధ్య మంచి అనుబంధం ఉంటుంది. వారే కాదు మెగా కాంపౌండ్ వాల్ నుంచి వచ్చిన ప్రతి హీరో మధ్య ఒక ఎఫెక్షన్ కనిపిస్తుంది. అయితే ఇటీవల జరిగిన పరిణామాలతో అల్లు అర్జున్ మెగా కుటుంబానికి దూరమైనట్టే. ఆ విషయం పక్కన పెడితే మెగా కుటుంబంలో ఉండే ప్రతి హీరో చాలా బాధ్యతతో, అనుబంధంతో మెలుగుతుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమాలతో పాటు పొలిటికల్ వైపు అడుగులు వేశారు. మధ్యలో ఓసారి మెగాస్టార్ చిరంజీవి రాజకీయాల్లోకి వెళ్లి బ్యాక్ డ్రాప్ అయ్యారు. నాగబాబు మాత్రం తమ్ముడు పవన్ కళ్యాణ్ కు అండగా నిలుస్తూ ఎమ్మెల్సీ అయ్యారు. ఇద్దరు తమ్ముళ్లను చూసి చిరంజీవి మురిసిపోతుంటారు. ఇటువంటి తరుణంలో ముగ్గురు మధ్య విభేదాలు వచ్చాయని సోషల్ మీడియాలో ఒక ప్రచారం అయితే మాత్రం జరుగుతోంది. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలతో మెగాస్టార్ చిరంజీవి అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. మొన్న ఆ మధ్యన బాలకృష్ణ అసెంబ్లీలో మాట్లాడారు. జగన్ హయాంలో సినీ పరిశ్రమకు జరిగిన అన్యాయాన్ని ప్రస్తావిస్తూ చిరంజీవి గురించి వ్యాఖ్యానించారు. నాడు ఎవరు వెళ్లిన జగన్మోహన్ రెడ్డి స్పందించలేదని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో చిరంజీవి గురించి బాలకృష్ణ తప్పుగా మాట్లాడినట్టు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి బాలకృష్ణ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఏకంగా హైదరాబాదులో మెగా అభిమానులు సమావేశం అయితే అది చిరంజీవికి తెలియదా? నాగబాబు అనుమతి లేకుండా జరిగి ఉంటుందా? పవన్ కళ్యాణ్ కు కనీసం తెలియదా? అని ప్రశ్న ఉత్పన్నమవుతోంది. నాడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యల తర్వాత.. పవన్ కళ్యాణ్ కానీ.. నాగబాబు కానీ స్పందించలేదు. అదే చిరంజీవికి ఇబ్బందికరంగా మారిందన్నది ఒక ప్రచారం. అప్పటినుంచి చిరంజీవి మైండ్ సెట్ మారింది అన్నది సోషల్ మీడియాలో జరుగుతున్న ఒక చర్చ. చిరంజీవి వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికిమద్దతు తెలుపుతారని.. కొందరు అత్యుత్సాహంగా సోషల్ మీడియాలో



పోస్టులు పెట్టారు. దీనిపై సోషల్ మీడియాలో కథనాలు కూడా వస్తున్నాయి. అప్పుడే ఇది ప్రచారంగా తేలిపోయింది. ముఖ్యంగా దీని వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉందని తెలుస్తోంది. గతంలో మెగా కుటుంబం నుంచి అల్లు అర్జున్ ను వేరు చేసి చూపించారు. అల్లు అర్జున్ తమ వాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా చిరంజీవి ఉన్నారని చెప్పి.. మెగా అభిమానుల్లో ఒక చీలిక తేవాలన్నది ప్రయత్నం గా తెలుస్తోంది. అందులో భాగంగానే మెగా బ్రదర్స్ మధ్య విభేదాలు అంటూ ప్రచారం చేస్తున్నారే తప్ప.. అందులో ఎంత మాత్రం వాస్తవం లేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.మెగాస్టార్ చిరంజీవి పొందలేనిది.. దక్కించుకోలేని గౌరవం పవన్ కళ్యాణ్ దక్కించుకున్నారు. దానికి చిరంజీవి కూడా ఆనంద పడుతున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వానికి అధినేతగా చంద్రబాబు ఉన్నారు. ఆయన తరువాత డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ కు ఎనలేని ప్రాధాన్యత దక్కుతోంది. మరో బ్రదర్ నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. త్వరలో మంత్రి పదవి సైతం ఇవ్వనున్నారు. దీనిపై మెగాస్టార్ చిరంజీవి సైతం సంతృప్తిగా ఉన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నాడు చిరంజీవికి కూడా ఎంతో ప్రాధాన్యత దక్కింది. తన తమ్ముళ్లు ఇద్దరు రాజకీయ ప్రయోజకులు గా మారడంతో చిరంజీవి కూడా సంతృప్తిగా ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది ఇబ్బందికరంగా మారింది. మెగా అభిమానుల్లో ఒక గందరగోళం సృష్టించేందుకే ఈ కొత్త ప్రయోగం చేస్తున్నారని మెగా సన్నిహిత వర్గాలు అంచనా వేస్తున్నాయి

# ఇంచార్జీల కోసం కసరత్తు



విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఇక నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులను నియమిస్తారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులున్నారు. అయితే గత ఎన్నికల్లో నాడు మంత్రులుగా ఉన్న వారిని ఎమ్మెల్యేలను నియోజకవర్గాలను మార్చి కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. అయితే అలాంటి నియోజకవర్గాలకు వెళ్లి 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన నేతలు తమకు ఎన్నికల సమయంలో కేటాయించిన కొత్త నియోజకవర్గాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. జగన్ మాట కాదనకుండా కొందరు వెళుతున్నా మనస్ఫూర్తిగా అక్కడ క్యాడర్ తో మమేకం కావడం లేదు. ఈ విషయాలన్నీ వైసీపీ అధినేత దృష్టికి వచ్చినట్లు తెలిసింది. చాలా నియోజకవర్గాల్లో క్యాడర్ కు అందుబాటులో లేకపోవడం, కేవలం తనతో జరిగే సమావేశాలకు మాత్రమే హాజరవుతున్నారని గుర్తించారు. దీంతో క్యాడర్ కూడా అయోమయంలో పడింది. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే ఏడాది ఆరంభంలోనే జరగనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ కూడా ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభమయింది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులు యాక్టివ్ గా లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో సరైనోళ్లకు టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉండదు. ఎవరో ఒకరికి సీట్లు కేటాయిస్తే పార్టీ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. . క్యాడర్ కూడా తమకు స్థానిక సంస్థల్లో అవకాశం దక్కుతుందని భావిస్తేనే యాక్టివ్ గా ఉంటారు. కానీ వారికి ఏ రకమైన హామీ ఇచ్చే నేత చాలా నియోజకవర్గాల్లో లేరు. అందుకే క్యాడర్ కూడా కొంత అయోమయంలో ఉంది. ఈ పరిస్థితుల్లో వైఎస్ జగన్ నవంబరు నెల తొలి వారంలో పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించారని తెలిసింది. నియోజకవర్గాల ఇన్ ఛార్జులను తిరిగి నియమించే ప్రక్రియను ప్రారంభించనున్నారని చెబుతున్నారు. అప్పుడే క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందని ఆయనకు నివేదికలు అందడంతో నేతలు ఇష్టాయిష్టాలను కనుక్కున్న తర్వాత మాత్రమే వారిని ఇన్ ఛార్జులుగా నియమించాలా? వద్దా? అన్నది నిర్ణయిస్తారన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

# కిలోకు 25 రూపాయిల కమిషన్




తిరుమల, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

తిరుమల లడ్డూ వివాదం పెను ప్రకంపనలకు దారితీసింది. ఈ కేసుకు సంబంధించి విచారణ వేగవంతంగా సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో తిరుమల లడ్డు తయారీలో జంతు కొవ్వు వాడారని ఏపీ సీఎం చంద్రబాబు గత ఏడాది జూలైలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అది మొదలు రచ్చ రచ్చ జరిగింది. కోట్లాదిమంది శ్రీవారి భక్తులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేపడుతున్నారు. గత కొద్దిరోజులుగా విచారణ కొనసాగుతోంది. అయితే ఇటీవల వైవి సుబ్బారెడ్డి సన్నిహితుడు, పీఏ గా భావిస్తున్న వెంకన్న అనే వ్యక్తి అరెస్టయ్యారు. ఆయన అరెస్టు సందర్భంగా ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం రిమాండ్ రిపోర్టులో సంచలన అంశాలను బయటపెట్టింది.వాస్తవానికి టీటీడీ అధ్యక్షుడిగా వైవి సుబ్బారెడ్డి ఉండేవారు. ఈయన జగన్మోహన్ రెడ్డికి స్వయానా బాబాయ్. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈయనను టీటీడీ అధ్యక్షుడిగా నియమించారు. నాలుగేళ్లపాటు ఇదే పదవిలో కొనసాగారు. వైసీపీ అధికారంలోకి వస్తే టీటీడీ అధ్యక్ష పదవి గురించే.. వై వి సుబ్బారెడ్డి కి ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వనట్లు ప్రచారం నడిచింది. అయితే ఏకధాటిగా నాలుగేళ్ల పాటు టీటీడీ అధ్యక్షుడిగా కొనసాగారు వైవి సుబ్బారెడ్డి. ఆ సమయంలో ఆయన పిఏగా అప్పన్న ఉండేవారట. అయితే లడ్డు వివాదం బయటకు వచ్చిన తర్వాత దీనిపై సిబిఐ విచారణ కోరుతూ ఇదే వైవి సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన పిటిషన్ తోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించింది సుప్రీంకోర్టు. ఇప్పుడు అదే దర్యాప్తు బృందం వై వి సుబ్బారెడ్డి ప్రధాన అనుచరుడు, పిఏను అరెస్టు చేయడం సంచలనంగా మారింది.రిమాండ్ రిపోర్ట్ లో సంచలన అంశాలు బయటకు వచ్చాయి. వై వి సుబ్బారెడ్డి హయాంలో టీటీడీని వెంకన్న ప్రభావితం చేశారన్నది ప్రధాన అభియోగం. బోలె బాబా సంస్థ టీటీడీకి నెయ్యి సరఫరా చేసేందుకు ముందుకు వచ్చింది. అయితే కిలో కు 25 రూపాయల వరకు కమిషన్ ను వెంకన్న డిమాండ్ చేసినట్లు రిమాండ్ రిపోర్ట్ లో పేర్కొన్నారు. అయితే బోలె బాబా సంస్థ ముందుకు రాకపోవడంతో అధికారులపై ఒత్తిడి తెచ్చి వారికి అవకాశం లేకుండా చేశారట. ప్రీమియర్ ఫుడ్స్ అనే సంస్థకు కాంట్రాక్ట్ ఇప్పించారని.. కమిషన్ ఇచ్చేందుకు ముందుకు రావడంతోనే అలా చేశారని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది దర్యాప్తు బృందం. అయితే ఇలా వచ్చిన సొమ్మును వైవి సుబ్బారెడ్డి కి బదలాయించారని అనుమానం వ్యక్తం చేసింది. ఇప్పుడు ఈ కేసు సంచలనంగా మారింది. త్వరలో వైవి సుబ్బారెడ్డిని ప్రశ్నించే అవకాశం ఉంది

# జేసీకి చెక్ దిశగా పావులు

అనంతపురం, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పార్టీకి ఇబ్బందిగా మారారు. ఆయనపై అనంతపురం జిల్లా నేతలు కూడా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.



జేసీ ప్రభాకర్ రెడ్డి తీరు వల్ల జిల్లాలో పార్టీకి రాజకీయంగా ఇబ్బందిగా మారుతుందని చెప్పినట్లు సమాచారం. ఆయన తాడిపత్రి నియోజకవర్గంలోనే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ ఆ ప్రభావం జిల్లా పార్టీపై కూడా పడే అవకాశముందని చంద్రబాబు దృష్టికి కొందరు నేతలు తీసుకు వచ్చారు. ఆయనను కట్టడి చేయకుంటే... నోటికి తాళం వేయకుంటే పార్టీ జిల్లాల్లో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఇతర నియోజకవర్గాల్లోనూ తలదూరుస్తున్నారని, ఒంగోలు కు వెళ్లి అక్కడ కూడా వివాదానికి కారణమయ్యారని చంద్రబాబు దృష్టికి కొందరు నేతలు తీసుకెళ్లినట్లు తెలిసింది. దీంతో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని పిలిచి త్వరలోనే ఆయనకు తగిన సూచనలు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విషయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి చేస్తున్న విషయాన్ని జిల్లా నేతలు కూడా పెద్దగా పట్టించుకోలేదు. తాడిపత్రి నియోజకవర్గంలోకి ఆయనను అడ్డుకోవడంతో పాటు పలు మార్లు ఆయనపై విమర్శలు చేసినా అది రెండు కుటుంబాల మధ్య జరుగుతున్న వైరంగానే భావించారు. కానీ ఆయన ఇటీవల ఐపీఎస్ అధికారి, ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై చేసిన వ్యాఖ్యలు పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. దీనివల్ల టీడీపీ పై సాధారణ ప్రజల్లో ఒకరకమైన వ్యతిరేకత భావం ఏర్పడుతుందని చంద్రబాబు కు నేతలు చెప్పినట్లు తెలిసింది. . అయితే జేసీ ప్రభాకర్ రెడ్డిని కట్టడిని నేరుగా చేయాలంటే కష్టమేనని భావించిన చంద్రబాబు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డిని పిలిచి క్లాస్ పీకాలని భావిస్తున్నారు. బహుశ లండన్ పర్యటన నుంచి రాగానే అస్మిత్ రెడ్డిని తన వద్దకు పిలిపించుకుని మాట్లాడాలని చంద్రబాబు భావిస్తున్నారు. మరొకవైపు రోహిత్ కుమార్ చౌదరిని బదిలీ చేయాలని కూడా జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కానీ రోహిత్ చౌదరి పదవీకాలాన్ని మరో ఏడాది ప్రభుత్వం పొడిగించడం వెనక కూడా జేసీ నోటికి కళ్లెం వేయడానికేనని అంటున్నారు. మరో ఏడాదిపాటు తాడిపత్రి ఏఎస్పీగా కొనసాగేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా ఎస్పీ కూడా జేసీ ప్రభాకర్ రెడ్డికి అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడం వెనక ఆయనకు కూడా ప్రభుత్వ పెద్దల నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చినట్లేనన్నది తాడిపత్రిలో వినిపిస్తున్న టాక్.

==================

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ నారాయణన్

తిరుమల భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

తిరుమల శ్రీవారిని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఇస్రో శాస్త్రవేత్తలతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సీఎంఎస్–03 ఉపగ్రహన్ని శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో ఇస్రో ఛైర్మన్ నారాయణకు, రాకెట్ నమూనాకు, ఇస్రో శాస్త్రవేత్తలకు వేదపండితులు వేదాశీర్వచనం అందించారు.

ఆలయ అధికారులు ఇస్రో చైర్మన్ ను పట్టువస్త్రంతో సత్కరించి? శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల ఇస్రో చైర్మన్ నారాయణన్ మీడియాతో మాట్లాడుతూ?. ఆదివారం సీఎంఎస్–03 ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. అత్యంత బరువైన బాహుబలి రాకెట్ కమ్యూనికేషన్ శాటిలైట్గా భారత నౌకాదళం కోసం ప్రత్యేకంగా రూపకల్పన చేశామని తెలిపారు. శ్రీహరికోట నుంచి ఎల్వీఎం3 రాకెట్ ద్వారా నింగిలోకి దూసుకెళ్లనుందని ఇస్రో చైర్మన్ తెలిపారు.

# రేర్ ఎలిమెంట్స్ అన్వేషణలో భారత్

న్యూఢిల్లీ, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

ప్రస్తుతం ప్రపంచంలో ఏం నడుస్తుంది అంటే.. ఒకవైపు అమెరికా టారిఫ్‌లు.. ఇంకోవైపు రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ప్రపంచ దేశాల మధ్య పోటీ. ఎందుకంటే వీటి అవసరం అన్ని దేశాలకు ఉంది. కానీ, ఇవి దొరకడం అరుదు. అందుకే వీటిపై ఆధిపత్యం కోసం అమెరికా, చైనా పోటీ పడుతున్నాయి. ప్రస్తుతం చైనా ఆధిపత్యం కొనసాగుతోంది. అయితే ఇందులోకి ఇప్పుడు భారత్ కూడా ఎంటర్ అవుతోంది. రియర్ ఎర్త్ మెటల్స్‌కు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ రికార్డ్ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా విద్యుద్దీకరణ, పునరుత్పాదక విద్యుత్, అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వీటి వినియోగం కీలకంగా మారింది. 2023లో 2 లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్ ఉండగా, 2030 కల్లా 4 లక్షలకు చేరే అవకాశం ఉంది. ఇండస్ట్రీ అవసరాల కారణంగా మెగ్నెట్ తయారీకి అవసరమైన నియోడైమియం, ప్రసియోడైమియం, డిస్ప్రోసియం వంటి రేర్ ఎర్త్ డిమాండ్ 10 శాతం వృద్ధి కనిపిస్తోంది.భారత్‌లో మొత్తం 8.52 మిలియన్ టన్నులు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నిల్వలు ఉన్నాయి. వీటిల్లో 7.23 మిలియన్ టన్నులు మోనజైట్‌లో, 1.29 మిలియన్ టన్నులు గుజరాత్, రాజస్తాన్‌లోని హార్డ్ రాక్ డిపాజిట్లలో ఉన్నాయి. దేశంలోని తీర ప్రాంతాలైన తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, కేరళ, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్, జార్ఖండ్ మొదలైన రాష్ట్రాల్లో ఎక్కువగా ఈ ఖనిజాలు ఉన్నాయి. జాతీయ శాస్త్రీయ సంస్థలు నూతనమైన వెలికితీత, శుద్ధీకరణ పనుల్లో ఉందని ప్రభుత్వం వెల్లడించింది. ఇవి ప్రపంచవ్యాప్తంగా అరుదుగా కనిపిస్తున్నా. ముఖ్యంగా ఉత్పత్తి, శుద్ధీకరణ ఖర్చులు ఎక్కువ. భారత ఖనిజాల్లో లైట్ రేర్ ఎర్త్ అంటే 'ఎల్ఐఆర్' ఇక్స్‌ట్రాక్టేబుల్‌గా ఉండగా, హెవీ రేర్ ఎర్త్ 'హెచ్ఐఆర్' కావలసినంతగా లభ్యం కావు. తీర ప్రాంతాల్లోని మోనజైట్ ఇసుకల్లో వీటి కొంత భాగం ఉంటుంది. అయినప్పటికీ, భారత్ రిఫైనింగ్, మధ్యవర్తి ఉత్పత్తుల తయారీ వంటి లోతైన వ్యవస్థలు అభివృద్ధి చేయాల్సిన అవసరముంది.భారత్‌లో మైనింగ్, రిఫైనింగ్, అలాయ్ తయారీ, మెగ్నెట్ ప్రాసెసింగ్ రంగాలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. ఇటీవల చైనా దిగుమతి నియంత్రణలు, తీర ప్రాంత నిబంధనలు, అధునాతన యంత్రాలు లేని సమస్యలు భారత్ ప్లాన్‌లను దెబ్బతీశాయ్. కొత్తగా ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్, ప్రైవేట్ పార్టనర్‌షిప్, కజకిస్థాన్‌తో ఒప్పందాలు వంటి చర్యలు భారతానికి డ్రైవ్‌ని ఇస్తున్నాయి.చైనా 49% రిజర్వ్, 69% మైనింగ్, 90% రిఫైనింగ్‌లో ఆధిపత్యం చూపుతోంది. అమెరికా, యూరప్, జపాన్,



భారత్ రికవరీ యత్నాలు ప్రారంభించాయి. భారత్‌లో నిల్వలు విస్తృతంగా ఉన్నా, ఉత్పత్తి?శుద్ధీకరణ?మెగ్నెట్ తయారీకి సమయం పడుతుంది. అంతర్జాతీయ ప్రమాణాలు, సాంకేతిక చర్యలు, ప్రైవేట్?పబ్లిక్ భాగస్వామ్యాలతో పైచేయి సాధించే అవకాశాలు ఉన్నాయి. త్వరగా ఉత్పత్తి ప్రారంభిస్తే భారత్ రేర్ ఎర్త్ రంగంలో పూర్తిగా ఆధిపత్యం సాధించకపోయినా కీలక శక్తిగా ఎదిగే అవకాశం ఉంటుంది.

# ట్రంప్ అధికారాలకు సెనెట్ చెక్...



న్యూయార్క్, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:,

అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అమెరికన్లను ఆకట్టుకుని.. రెండోసారి అధికారంలోకి వచ్చాడు డొనాల్డ్ ట్రంప్. ఆయన బాధ్యతలు చేపట్టి పది నెలలైంది. కానీ అమెరికన్లు, అమెరికాలోని విదేశీయులు, ప్రపంచ దేశాలు.. పది నెలల పాలను పదేళ్ల భారంగా భావిస్తున్నారు. అమెరికా ఫస్ట్ పేరుతో ట్రంప్ చేస్తున్న అరాచకాలతో అందరూ ఇబ్బంది పడుతున్నారు. నచ్చిన దేశాలపై తక్కువ.. మాట వినని దేశాలపై భారీగా దిగుమతి సుంకాలు(టారిఫ్‌లు) విధించారు. టారిఫ్‌ల అంశం తన పరిధిలో లేకపోయినా ఏకపక్షంగా అధికారిక ఉత్తర్వులు జారీ చేసి అమలు చేస్తున్నారు. అయితే ట్రంప్ దూకుడుకు సెనేట్ బ్రేక్ వేసింది. అంతర్జాతీయ టారిఫ్‌లను సెనేట్ గట్టిగా వ్యతిరేకించింది. 51?47 ఓట్లతో టారిఫ్‌ను ఓడించింది. దీంతో వాణిజ్య యుద్ధాలు ముగిసే అవకాశం కనిపిస్తోంది. ఇది రెండు పార్టీల సమ్మతితో జరిగిన మొదటి పెద్ద విజయం, దేశీయ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపిస్తోంది. సెనేట్‌లో డెమోక్రట్లు ప్రధానంగా మద్దతు ఇచ్చినప్పటికీ, నలుగురు రిపబ్లికన్ సెనేటర్లు కీలకంగా మలుపు తిప్పారు. ఈ వారం ముందు బ్రెజిల్, కెనడా టారిఫ్‌లపై కూడా సారూప్య ఓట్లు జరిగాయి. ఈ ఘటనలు ట్రంప్ విధానాలకు సవాల్‌గా మారాయి. ఆర్థిక నిపుణులు ధరల పెరుగుదలను నివారించే అవకాశంగా చూస్తున్నారు. ఇది కాంగ్రెస్ అధికారాలను పునరుద్ధరించే సంకేతం. టారిఫ్‌లు రద్దు కావడంతో దిగుమతులు సులభతరమవుతాయి. ఉత్పత్తి ధరలు తగ్గుతాయని నిపుణులు అంచనా. ఇది ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో లాభాలను పెంచుతుంది. అయితే, దేశీయ ఉత్పాదకులకు సవాళ్లు పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే విదేశీ పోటీ తీవ్రమవుతుంది. మొత్తంగా, ఈ మార్పు జీడీపీ పెరుగుదలకు సహాయపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. సెనేట్ నిర్ణయం ట్రంప్ పాలనకు పెద్ద దెబ్బ. రిపబ్లికన్ పార్టీలో విభేదాలు బయటపడ్డాయి. 2026లో జరిగే ఎన్నికలపై ఇవి ప్రభావం చూపుతాయి. ట్రంప్ ఈ చర్యలను 'అత్యవసరం'గా ప్రకటించినా, సెనేట్ దాన్ని ప్రతిపక్షం చేసింది. ఇది అధ్యక్ష అధికారాలను పరిమితం చేసే చట్టాల చర్చను రేకెత్తిస్తుంది. దీంతో ఇకపై ఏకపక్ష నిర్ణయాలు చెల్లవని సెనేట్ స్పష్టం చేసింది. ఈ బిల్లు ఇప్పుడు హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో చర్చకు వస్తుంది, అక్కడ కూడా బైపార్టిసన్ మద్దతు ఉండవచ్చు. దీంతో అంతర్జాతీయంగా, చైనా, యూరోపియన్ యూనియన్‌తో సంబంధాలు మెరుగుపడతాయి, వాణిజ్య ఒప్పందాలు త్వరగా ఏర్పడతాయి. ట్రంప్ ప్రతిస్పందన ఈ ప్రక్రియను ప్రభావితం చేస్తుంది.

# మావోయిస్టుల దగ్గర 400 కోట్లు... 400 కేజీల బంగారం

హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

ఆపరేషన్ కగార్ తర్వత మావోయిస్టులు వరుసగా లొంగిపోతుండటంతో.. వారి దగ్గరున్న కోట్ల నగదు, ఆస్తులు ఎక్కడున్నాయోనని ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా కరోనా సమయంలో ఈ నగదును బంగారం రూపంలోకి మార్చి ఉంటారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. దాదాపు 400 కేజీల బంగారం, రూ.400 కోట్ల నిధులు మావోల వద్ద ఉన్నాయని అంచనా. ఈ నిధుల గుట్టు రట్టు చేసే పనిలో ఈడీ, ఎన్ఐఏ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఆపరేషన్ కగార్ వల్ల ముఖ్య మావోయిస్టు నేతల నుంచి సాధారణ దళ సభ్యుల వరకు చాలా మంది లొంగి పోతున్నారు. ప్రస్తుతం దేశంలో మావోయిస్టుల సంఖ్య తగ్గుతున్న తరుణంలో అనేక ప్రశ్నలు, అనుమానాలు తెర మీదకు వస్తున్నాయి. వాటిల్లో ముఖ్యమైనవి ఇన్నాళ్లు మావోయిస్టులు సేకరించిన కోట్ల రూపాయల నగదు , ఆస్తులు ఎక్కడ.. ఎవరి ఆధీనంలో ఉన్నాయి.. డంపుల మాటేమిటి అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వీటితో పాటు మరో ఆసక్తికర వార్త తెగ ప్రచారం అవుతోంది. అది ఏంటంటే.. మావోయిస్టులు సేకరించిన వందల కోట్ల రూపాయల నగదును కరోనా సమయంలో బంగారం రూపంలోకి మార్చారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. మావోల వద్ద దాదాపు 400 కేజీల బంగారం ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఇదంతా ఎక్కడ ఉంది.. ఎలా భద్రపరిచారు అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గతంలో మావోలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఒడిశా, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్‌లోని కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తల నుంచి భారీ స్థాయిలోపార్టీ ఫండ్ వసూలు చేశారు. ఆ మొత్తాన్ని కేంద్ర కమిటీకి పంపిస్తుంటారు. అలానే మావోయిస్టు పార్టీకి నిధుల సేకరించేందుకు గాను పెద్ద స్థాయిలో నెట్ వర్క్ ఉందన్న విషయం జాతీయ విచారణ సంస్థ(ఎన్ఐఏ) దర్యాప్తులో వెలుగు చూసింది. ఇప్పుడు మావోయిస్టులకు నిధులు అందకుండా పూర్తి స్థాయిలో కట్టడి చేసినా సరే వారి వద్ద ఉన్న నిధులతో మరో ఐదారు సంవత్సరాలు పార్టీని నడపొచ్చని



అధికారులు అంచనా వేస్తున్నారు. కానీ అప్పటి వరకు మావోలు బతికి ఉండే అవకాశం లేక.. వరుసగా లొంగిపోతున్నారు. మావోయిస్టులు తమకు అందిన డబ్బును రెండు రకాలుగా మార్చినట్లు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు. ప్రధానంగా పార్టీ సానుభూతిపరులు, వారి కుటుంబ సభ్యులు, బంధువుల పేరటి బ్యాంక్ అకౌంట్స్ తెరిచి వాటిల్లో డిపాజిట్ చేయడంతో పాటు.. కొందరి పేరు మీద కంపెనీలు.. మరి కొన్ని సార్లు డొల్ల కంపెనీలు ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు జమ చేశారని తెలుస్తోంది. మిగిలిన నగదును బంగారం రూపంలోకి మార్చేశారని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ దగ్గర.. దాదాపు రూ.400 కోట్ల నిధులు ఉంటాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలానే 400 కేజీల బంగారం నిల్వలు కూడా ఉండొచ్చని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఆ బంగారం అంతా అడవుల్లోని డంపుల్లో ఉందా.. లేదంటే బయట ఎక్కడైనా దాచారా అనే అనే అంశంపై కేంద్ర, రాష్ట్ర నిఘా వర్గాలు దృష్టి సారించాయి. ఇప్పటికే ఈడీ అధికారులు పలు రాష్ట్రాల్లో పలువురిని అదుపులోకి తీసుకుని విచారించగా.. వారితో పాటు వారి కుటుంబ సభ్యుల ఖాతాలో భారీ ఎత్తున నగదు డిపాజిట్ చేసినట్లు గుర్తించారు. అలానే లొంగిపోతున్న మావోయిస్టుల తమ దగ్గర ఉన్న ఆయుధాల గురించే కాక నగదు గురించి కూడా లెక్కలు చెప్పాకే బయటకు వస్తున్నారని తెలుస్తోంది.

## అలా ముగిసిన కేబినెట్

# ఆశావహులకు మళ్లీ మొండిచేయి..



హైదరాబాద్ భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

తెలంగాణ మంత్రివర్గాన్ని విస్తరించారు. అయితే ఒక్క అజహరుద్దీన్ కు మాత్రమే అవకాశం కల్పించారు. అవకాశం కోసం చూస్తున్న ఇతర నేతలకు నామినేటెడ్ పోస్టులు కేటాయించారు. తెలంగాణ కాంగ్రెస్ హైకమాండ్, రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ ముందు మంత్రి పదవి కోసం ఆశలు పెట్టుకున్న సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డిని సలహాదారుగా పదవి ప్రకటించారు. హైకమాండ్ ఆదేశాల మేరకు సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియమించారు. ఆరు గ్యారంటీల అమలు విషయాలను ఆయన చూసుకుంటారు. ముఖ్యమంత్రి కార్యాలయం జీవో నంబర్ 142 జారీ చేసింది. సుదర్శన్ రెడ్డి ఆరు గ్యారంటీలు ? మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూత వంటి పథకాల అమలులో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ గ్యారంటీల అమలు, దాదాపు 1.05 కోట్ల ప్రజా పాలన దరఖాస్తులపై ఆధారపడి ఉంది. సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పని చేశారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో పాటు మంత్రి పదవి ఆశలు పెట్టుకున్నారు. మొదటి దశ విస్తరణలో అవకాశం రాలేదు. జూన్ క్యాబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీలకే అవకాశం కల్పించాలని అనుకోవడంతో ఆయన పేరు పరిగణనలోకి రాలేదు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలో ఏర్పడిన ఆరు గ్యారంటీల సబ్-కమిటీలో సుదర్శన్ రెడ్డిని సలహాదారుగా నియమించడం ద్వారా హైకమాండ్ ఆయకు కేబినెట్ హోదా కల్పించినట్లయింది. ఈ పదవి ద్వారా మంత్రి స్థాయి సదుపాయాలు, డెసిషన్ మేకింగ్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తుంది. ఇది తాత్కాలికంగానే త్వరలో మంత్రి పదవి ఖాయం అని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కూడా మంత్రి పదవి కోసం ఎదురు చూస్తున్నారు. పార్టీ హైకమాండ్ తనను మోసం చేయదని.. ఆయన అనుకుంటున్నారు. పార్టీ కష్టకాలంలో అందరూ పార్టీ మారిపోయినా తాను మాత్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీని కాపాడుకున్నానని చెబుతూ వస్తున్నారు. అయితే సామాజిక సమీకరణాలతో ఆయనకు పదవులు ఇవ్వలేకపోయారు. ఈ కారణంగా ఆయనకు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిద్దరూ మంత్రి పదవి రేసులో కీలకంగా ఉన్నారు. మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేసిన రోజే కాంగ్రెస్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణ కేబినెట్‌లో బెర్త్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న పలువురు కాంగ్రెస్ నేతలకు ఇతర పదవులను కట్టబెట్టంది. సుదర్శన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావుకు కేబినెట్ హోదా పదవులు కట్టబెట్టింది. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు బాధ్యతను సుదర్శన్ రెడ్డికి అప్పగించింది. ఈ క్రమంలో ఆయనను ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. ఇప్పటి నుంచి ఈ పథకాల అమలును సుదర్శన్ రెడ్డి సమీక్షించనున్నారు. కేబినెట్ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితుడిగా సుదర్శన్‌రెడ్డి హాజరుకానున్నారు. ఆరు గ్యారంటీల అమలును ఆయన పర్యవేక్షించనున్నారు. ఇక సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రేమ్‌సాగర్ రావును నియమించింది సర్కార్. గతంలో మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు నామినేటెడ్ పోస్ట్ కట్టబెట్టింది. రేవంత్ సర్కార్ నిర్ణయం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

అజారుద్దీన్‌తో కలిపి తెలంగాణ మంత్రివర్గం సంఖ్య 16కు చేరుకుంది. కేబినెట్‌లో మరో ఇద్దరికి ఇంకా అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రివర్గంలో ఛాన్స్ ఆశిస్తున్న ఈ ఇద్దరు నేతలు రేవంత్ సర్కార్ ఆఫర్ చేసిన పదవులను స్వీకరిస్తారా ? లేదా ? అన్నది ఆసక్తికరంగా మారింది. వీరి సంగతి ఇలా ఉంటే.. కేబినెట్ బెర్త్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి విషయంలో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్ ఆలోచన ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది. తమకు కచ్చితంగా కేబినెట్ బెర్తులు కావాల్సిందే అని ఈ ఇద్దరు నేతలు అనేకసార్లు కుండబద్ధలు కొట్టారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ విషయంలో ఎప్పటికప్పుడు తన మనోగతాన్ని బయటపెడుతూనే ఉన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి సైతం హైదరాబాద్, రంగారెడ్డి కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక మంత్రివర్గంలో బెర్త్ ఆశిస్తున్నారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి. తనకు మంత్రి రాకపోవడం వల్లే ఆమె యాక్టివ్‌గా ఉండటం లేదనే చర్చ కూడా జరుగుతోంది. మరోవైపు కీలకమైన మున్నూరు కాపు కోటా, యాదవ కోటాలో ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య వంటి వాళ్లు కూడా మంత్రి పదవుల రేసులో ఉన్నారు. దీంతో మంత్రివర్గంలో బ్యాలెన్స్ ఉన్న ఆ రెండు పదవులు ఎవరికి దక్కుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

## బీహార్ లో పోటాపోటీ

# హామీలు

పాట్నా, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

బీహార్ రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రచారంలో మరింత వేగాన్ని పెంచాయి. ఓటర్లను ఆకర్షించడానికి.. వారి మనసు దోచుకోవడానికి హామీల వర్షం కురిపిస్తున్నాయి. శుక్రవారం బీహార్ లోని అధికార ఎన్డీఏ ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించింది.

ఎన్డీఏ కూటమి

ఎన్డీఏ బీహార్ వలస కార్మికులను దృష్టిలో పెట్టుకొని మేనిఫెస్టో రూపొందించినట్టు కనిపిస్తోంది.

కోటి ప్రభుత్వ ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇవ్వడం ఈ మేనిఫెస్టోలో ప్రధాన అంశం. పేదలకు పంచామృతం పేరుతో ఉచితరేషన్ అందించనుంది.

5 లక్షల విలువైన ఉచిత చికిత్స పేదలకు అందించనుంది. 50 లక్షల వరకు పక్కా గృహాలను నిర్మించనుంది.

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ఆర్థిక సహాయాన్ని 6000 నుంచి 9000 వరకు పెంచనుంది.

మత్స్యకారులకు ప్రతి ఏడాది 4500 నుంచి 9000 వరకు సహాయం అందిస్తుంది. అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర చెల్లిస్తుంది.



హైదరాబాద్, నవంబర్ 02 (భారత శక్తి): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి సూచనలతో రహమత్ నగర్ డివిజన్ 183 బూత్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఓటర్లకు వివరిస్తూ అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు తెలపడం జరిగింది.

# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి:వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పులవేనారెడ్డి



సూర్యాపేట,భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 2:వినియోగదారులకు ఆన్లైన్ సర్వీస్ మెరుగైన సేవలు అందించి ప్రజల నుండి ఆదరాభిమానాలు పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని ఆదివారం సూర్యాపేట మొబైల్స్ & ఆన్ లైన్ సర్వీసెస్ షాపును నిర్వాహకులు సందనబోయిన మధు కృష్ణ అబ్దుల్ రియాజ్ తో కలిసి షాప్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేద పట్టణ ప్రజలను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి నుండి ఆధార అభిమానాలను చేరువ అయ్యేవిధంగా అన్ని రకాల మొబైల్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ మరియు ఆన్లైన్ సేవలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ, ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరా, నాయకులు వెలుగు వెంకన్న,ఆకుల లవకుశ, ఆయుబ్ ఖాన్, కోల నిరంజన్ వీర్ల వాసు, యాట వెంకన్న, బైరు వెంకన్న, కోల లక్ష్మణ్, కొండ శ్రీను, పందిరి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కొక్కరుగా దూరమౌతున్న మంత్రులు

హైదరాబాద్ భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మంత్రుల మధ్య పొసగని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఉన్న 15 మంది మంత్రుల్లో సగం మంతి రేవంత్ పట్ల అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది. కొంత మంది ఆయనపై నేరుగా విమర్శలు చేస్తున్నారు. మరికొంత మంది పరోక్షంగా రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరిలో చాలా మంది మంత్రులు రేవంత్ రెడ్డికి సన్నిహితులే. మరి ఇప్పుడెందుకు దూరం అయ్యారు అంటే..అందరి దగ్గర నుంచి ఒకటే సమాధానం వినిపిస్తుంది. అదే కోటరీ. రేవంత్ రెడ్డి చుట్టూ ఎప్పుడూ ఉండే కొంత మంది వ్యక్తుల వల్ల.. ఆయనకు మంత్రులు దూరమైపోతున్నారని చెబుతున్నారు. ఈ విషయాన్ని రేవంత్ గుర్తించడం లేదని అంటున్నారు. కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు లతో పాటు తాజాగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ముఖ్యమంత్రిపై అసంతృప్తిగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. సినీ కార్మికుల అభినందన సభకు కోమటిరడ్డిని ఆహ్వానించలేదు. సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్న తనకు సమాచారం లేకుండా రేవంత్ సన్మానం చేయించుకోవడం ఏమిటని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొండా సురేఖ తన ఓఎస్డీ సుమంత్ విషయంలో.. తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఆమె కుమార్తే నేరుగా సీఎంపై చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఓ టెండర్ విషయంలో జూపల్లి కృష్ణారావు పంచాయతీ పెట్టుకున్నారు. వీరంతా చెప్పే మాట ఒక్కటే.. నేరుగా రేవంత్ కాకపోయినా.. ఆయన చుట్టూ వారి వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి అయినా.. జూపల్లి కృష్ణారావు అయినా..కొండా సురేఖ అయినా అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. తమను అవమానిస్తున్నారని చెబుతోంది.. నేరుగా సీఎం రేవంత్ రెడ్డిపై కాదు. ఆయన చుట్టూ ఉన్న మనుషులపై. సీఎంగా ఉన్న వ్యక్తి చుట్టూ పనులు చేపట్టడానికి కొంత మంది ఉంటారు. వారు సీఎంవోను మించి ఎక్కువ పెత్తనం చెలాయిస్తే అసలు సమస్యలు ప్రారంభమవుతాయి. సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ అలాంటి వారు కొందరు ఉన్నారని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఇద్దరి నేతల పేర్లు ఎక్కుగా ప్రచారంలోకి వస్తున్నాయి. వారిలో ఒకరు వేం నరేందర్ రెడ్డి, మరొకరు రొహిన్ కుమార్ రెడ్డి. నరేందర్ రెడ్డికి సీఎం సలహాదారుగా అధికారిక పదవి ఉంది. రోహిన్ రెడ్డికి అలాంటి పదవి ఏమీ లేదు. కానీ అన్ని విషయాల్లోనూ వీరు జోక్యం చేసుకుంటున్నారని.. బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నాయి. కొండా సురేఖ కుమార్తె రొహిన్ రెడ్డి గురించి చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఆయనే సినీ పరిశ్రమ వ్యవహారాలను చూసుకుని కోమటిరెడ్డిని లైట్ తీసుకుంటున్నారని అంటున్నారు.సీఎం రేవంత్ రెడ్డి వివిధ మంత్రిత్వశాఖలు చేయాల్సిన పనులను.. తన సన్నిహితులకు.. అదీకూడా అధికారం లేని వారికి చేయమని పురమాయించడం వల్లనే ఇన్ని సమస్యలు వస్తున్నాయని.. వారు రాజ్యంగేతరశక్తులుగా మరి చిక్కులు తెచ్చి పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. గతంలో మంత్రిగా ఉన్న పొంగులేటి..రేవంత్ రెడ్డి చుట్టూ ఎక్కువగా కనిపించేవారు. కానీ ఇప్పుడు ఆయనకు బదులుగా.. ఇతరులు కనిపిస్తున్నాయి. ఆ కోటరీతో వస్తున్న సమస్యల వల్ల సీఎం ఇమేజ్ దెబ్బతింటోందన్న అభిప్రాయం కూడా ఉంది. రాజకీయాల్లో ముఖ్య పదవుల్లో ఉండే వారి బలహీనత ఏమిటంటే.. తన చుట్టూ ఉన్న కోటరీపై బయట నుంచి చాలా విమర్శలు వస్తున్నా చర్యలు తీసుకోలేరు. ఎందుకంటే వారిని తన నుంచి దూరం చేయడానికి చేస్తున్నారేమో అని వారనుకుంటారు. అలాగని తన చుట్టూ ఉన్న వారు చేస్తున్న పనులు ఆయన దృష్టికి పూర్తిగా రావు. దాని వల్ల అసలు నష్టం జరిగిన తర్వాతనే తెలుసుకోగలుగుతారు. ఏపీలో సీఎం జగన్ అలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నారని.. ఒకప్పుడు కోటరీలో భాగంగా ఉండి.. తర్వాత కోటరీ కారణంగానే కనిపించకుండా పోయిన విజయసాయిరెడ్డి బాధపడ్డారు. ఇప్పుడు రేవంత్ కడా అదే అనుభవంతో జాగ్రత్తపడాలని ఎక్కువ మంది సలహాలిస్తున్నారు. మరి రేవంత్ కు ఈ అంశంపై స్పష్టత ఉందో లేదో మరి.

## భైంసా మార్కెట్‌యార్డ్‌లో నేటి నుండి పత్తి కొనుగోళ్లు ప్రారంభం: స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్. –దళారులను నమ్మి మోసపోవద్దు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 2:

భైంసా: రైతులకు శుభవార్త. సెంట్రల్ కాటన్ కార్పొరేషన్ (CCI) ఆధ్వర్యంలో భైంసా కాటన్ యార్డ్‌లో పత్తి కొనుగోలు కార్యక్రమం నవంబర్ 3వ తేదీ (సోమవారం) నుండి ప్రారంభమవుతోంది.వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం



విడుదల చేసిన ప్రకటన ప్రకారం, మొదటి దశలో భైంసా పరిధిలోని నాలుగు జిన్నింగ్ మిల్లులు ు యస్.యస్. కాటన్ ఇండస్ట్రీస్, కృషి కాటన్ ఇండస్ట్రీస్, భగవతి కాటన్ ఇండస్ట్రీస్ మరియు రాశీ కాటన్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్లు జరగనున్నాయి. పత్తిని అమ్మదలచిన రైతులు నవంబర్ 2లోపు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని అధికారులు సూచించారు. స్లాట్ బుకింగ్ చేసిన రైతులు మొబైల్ ఫోన్, స్లాట్ బుకింగ్ నెంబర్, పట్టా పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు రెండు, ఆధార్ కార్డ్ జిరాక్స్ రెండు పాత్రాలకు రావాలని సూచించారు. కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసిన ఫోన్ నంబర్ తప్పనిసరిగా రైతు వద్ద ఉండాలని కూడా పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ చేసిన రైతుల వివరాలు మాత్రమే కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌లో దర్శనమిస్తాయని, అప్పుడు మాత్రమే పత్తి వాహనాల తూకం మరియు కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని మార్కెట్ కమిటీ అధికారులు తెలిపారు.

స్లాట్ బుకింగ్ లేకుండా మార్కెట్‌యార్డ్‌కు వచ్చిన రైతుల పత్తి కొనుగోలు జరగదని స్పష్టం చేశారు. స్లాట్ బుకింగ్‌లో అవగాహన లేని రైతులు తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించాలని సూచించారు.

## అధిక వర్షాలతో పంటల నష్టం నివారించేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 02: ప్రస్తుతం జిల్లాలో చోటు చేసుకుంటున్న అధిక వర్షాల కారణంగా పంటల నష్టం నివారించేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు, కూరగాయలు, పూల పంటలు, మామిడి, అరటి, పనస, చింత, మిరప, టమోటా వంటి పంటల రైతులు ఈ క్రింది సూచనలను పాటించాలన్నారు.

సాధారణ సూచనలు:

1. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా వెంటనే కాలువలు ఏర్పరచి నీరు వెలుపలికి వెళ్లేలా చూడాలి.

2. వర్షపు నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాల్లో తాత్కాలిక డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలి.

3. వర్షం తగ్గిన తర్వాత తడి నేలపై యంత్రసామగ్రిని ఉపయోగించడం నివారించాలి.

4. ఆకులు తడిగా ఉన్నప్పుడు ఎరువులు లేదా పురుగుమందులు పిచికారీ చేయరాదు.

పంటల వారీ సూచనలు:

అరటి పంట: మొక్కలు వాలిపోకుండా మద్దతులు (స్టాకింగ్) ఇవ్వాలి. నీరు నిల్వ ఉండకుండా చూడాలి.

మామిడి పంట: వర్షం ఆగిన వెంటనే పండ్ల కుళ్లను నివారించేందుకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (3 గ్రా/లీ) పిచికారీ చేయాలి.

టమోటా, మిరప, వంకాయలి నీరు నిల్వ ఉండకుండా చూడాలి. ఫంగల్ వ్యాధులు కనిపిస్తే మాన్కోజెబ్ లేదా కాపర్ ఆధారిత మందులు పిచికారీ చేయాలి.

పూల పంటలు: పువ్వులు కుళ్లకుండా నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి.

కొబ్బరి, పపయ: గాలి వేగం ఎక్కువగా ఉన్నప్పుడు మొక్కల చుట్టూ నేల దృఢంగా చేయాలి, వాలకుండా చూడాలి.

అత్యవసర సూచనలు:

పంట నష్టాన్ని గమనించిన రైతులు వెంటనే స్థానిక వ్యవసాయ అధికారి / ఉద్యాన శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి.

వర్షాల తరువాత పంటలు పునరుద్ధరణకు సంబంధించిన సూచనలు జిల్లా ఉద్యాన శాఖ ద్వారా అందించబడతాయి.



రైతులు పంటలను రక్షించుకోవటానికి శాఖల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, సహజ విపత్తు వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేందుకు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

కూరగాయలు: , టమాట, వంకాయ, ఉల్లి, మిరప, బెండ, తీగ జాతి కూరగాయలలో తీసుకోవలసిన చర్యలు పొలంలో నిలిచిన నీటిని తీసివేయాలి. పంట మీద 13-0-45 ఏ 5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. మొక్కలకు మట్టిని ఎగదోయాలి, నిటారుగా పెరిగే మొక్కలకు ఊతమివ్వాలి,10 రోజుల వ్యవధిలో రెండు సార్లు యూరియా ద్రావణం ఏ 10 గ్రా / లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి, చనిపోయిన మొక్కలను తీసివేసి ఆ ప్రదేశంలో మల్లి విత్తుట లేదా నారు నాటుట చేపట్టాలి కలుపు నివారణకు అంతర కృషి చర్యలు చేపట్టాలి, 19-19-19 ఏ 5 గ్రా లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి, తరువాత సూక్ష్మపోషక మిశ్రమం ఏ 2.5 గ్రా, లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి, మిరపలో 10 గ్రా యూరియా ం 10 గ్రా చక్కర ఒక లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి, మొక్కలు ఎక్కువ కాలం నీటిలో మునిగినట్లైతే మెగ్నిషియం సల్ఫేట్ 5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి, ఇనుము ధాతువు లోపం కనిపించినట్లైతే 50 గ్రా అన్నభేది ం 10 గ్రా నిమ్మఉప్పు 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారీ చేయాలి.ఆకు మచ్చ, బూడిద బూజు తెగుళ్ల నివారణకు కార్బన్డజిమ్ ం మాంకోజెబ్ 2.5 గ్రా, లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి. కాయ తొలుచు పురుగుల నివారణ కోసం నోవాల్యూరాన్ 0.75 ml లీటరు నీటికి చొప్పున లేదా థయోధికార్బ్ 1 గ్రా, లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. బాక్టీరియా ఆకు మచ్చ తెగులు, కోనోఫోరా ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రా ం ప్లాంటమైసిన్ 1 గ్రా 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి., కాయ కుళ్ళు, పక్షి కన్ను తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1 ml లీటరు నీటికి లేదా డైఫెంకోనజోల్ 0.5 ml లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి.

బంతి, నారు దశలో కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా/లీ (లేదా) కార్బెండజిమ్ - 2 గ్రా/లీటర్ లేదా క్యాప్టాన్ ఏ 2 గ్రా స్ప్రే (లేదా) మొక్క మొదలులో పోయాలి.

ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## ఘనంగా మున్నూరు కాపు వనసమారాధన
## వంగవీటి మోహన్ రంగ విగ్రహావిష్కరణ

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, నవంబర్ 2: తోట గణేష్-తోట సుజలారాణి మరియు వారి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మున్నూరు కాపు వన భోజనాలు మరియు స్వర్గీయ వంగవీటి శ్రీ మ్మెహన రంగ విగ్రహా ఆవిష్కరణ ఆదివారం సత్తుపల్లి లో జరిగింది.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు శ్రీ వంగవీటి రాధాకృష్ణ హాజరయ్యారు. ప్రత్యేక అతిధులుగా స్థానిక శాసన సభ్యులు శ్రీమతి మట్టా రాగమయు, మాజీ శాసన సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య, మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండా దేవయ్య పటేల్ హాజరయ్యారు. అనంతరం జరిగిన సభలో మున్నూరు కాపు రాష్ట్ర-జిల్లా మరియు సత్తుపల్లి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసారు. మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్, కనిశెట్టి నర్సయ్య, పారా నాగేశ్వరరావు, పగడాల మంజుల, గ్రంథాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు పసుపులేటి వీరబాబు, గోవింద్ శ్రీనివాసరావు, తోట గణేష్ దంపతులు , యాసా యుగంధర్,సి హెచ్ విప్లవ్ కుమార్, బి శ్రావ్య మరియు మున్నూరు కాపు లెజెండ్ లీడర్స్, సత్తుపల్లి పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం కాలువ భూసేకరణపై సమీక్ష

జయశంకర్ భూపాలపల్లి.నవంబర్ 01,

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంట కాలువలు నిర్మాణానికి భూసేకరణ, ఎంజాయ్‌మెంట్ సర్వేపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా అధికారు లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూకెనాల్స్ నిర్మాణానికి మొత్తం ఎంత మంది రైతుల భూములు ప్రభావితం అవుతున్నాయి, ఎన్ని ఎకరాల భూమి అవసరం అవుతుంది అనే అంశాలపై ఖచ్చితమైన నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత వారం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన సూచనల మేరకు, ఈ వారం నాటికి ఎంజాయ్‌మెంట్ సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు.సర్వే వివరాల్లో ప్రభావిత గ్రామాలు, సర్వే నంబర్లు, రైతుల వారీగా భూమి వివరాలు, పంటల సాగుపై నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. రైతులకు న్యాయపరమైన పరిహారం అందించే ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఎవరికి అన్యాయం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులతో చర్చలు జరిపి, భూసేకరణకు సంబంధించిన సమాచారం స్పష్టంగా వివరించాలని, నియమాలు మరియు పరిహార విధానాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.

# ప్రైవేట్ సేవల్లో డాక్టర్లు బిజీ బిజీ

నిజామాబాద్, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:

నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వఆస్పత్రి ఇబ్బందికి అత్యవసర చికిత్స చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ ఆస్పత్రికి దీటుగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే కల్పంతో ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణం చేసింది.నిత్యం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వేల సంఖ్యలో రోగులు జిల్లా నలుమూలల నుండే రా కాకుండా పరుగు రాష్ట్రాల నుండి కూడా పరుగు జిల్లాల నుండి కూడా చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో నమ్మకంతో మెరుగైన వైద్యం కోసం రోగులు వస్తుండగా రోడ్డు ప్రమాదాలు వివిధ సంఘటనలో గాయపడిన వారూ నిత్యం వేల సంఖ్యలో వస్తూనే ఉన్నారు.వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పెద్ద పెద్ద డాక్టర్లు నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉంటారని ఎంతో నమ్మకంతో వస్తే... ఆసుపత్రిలో మాత్రం పెద్ద డాక్టర్లు ఇలా వస్తున్నారు అలా వెళ్ళిపోతున్నారు అన్న ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా నిజామాబాద్ మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ వంటి పెద్ద పెద్ద హోదాలో పెద్ద డాక్టర్లు అని చెప్పుకుంటూ తాటికాయ అంత అక్షరాలతో బోర్డులు పెట్టుకొని ప్రతి విభాగంలో తమ వంతు కేటాయించుకున్నారు.ఒక్కరోజు కూడా వారికి కేటాయించిన పెద్ద డాక్టర్ల తమ విభాగాలలో పూర్తి సమయం కేటాయించడం లేదు. పెద్ద డాక్టర్లకు ఆ కుర్చీ కూర్చుండేందుకు తీరిక లేకుండా అవుతోంది.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేస్తుంటే నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులు మాత్రం పెద్ద డాక్టర్ల పనితీరు ఇష్ట రాజ్యాంగా మారింది.మేమే పెద్ద డాక్టర్లము మాకు ఎవరు అడుగుతారని.... ప్రశ్నిస్తారు... మేము చెప్పిందే వేదం... మేము పెన్ను పెట్టకుంటే వైద్యమే జరగదు....



రోగి బంధువులు చికిత్స చేయాలని ప్రశ్నించిన.... ఎదురించిన తిక్కతిక్క మాట్లాడితే అందరు డాక్టర్లు ఆసుపత్రిలో వైద్య సేవలతో పాటు విధులు బహిష్కరించి. పోలీసులకు కంప్లైంట్ చేసి నిరసన కార్యక్రమం చేపడతామని భయాం దోళన గురి చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో వైద్యులకు తిరగబడితే నిజామాబాద్ జిల్లా నే కాకుండా హైదరాబాద్లోని ఏ ఆసుపత్రిలో కూడా మీకు వైద్యం జరగకుండా చూసే దమ్ము మాకు ఉందని రోగి బంధువులకు ఘాటుగా వైద్యులు సమాధానం చెప్పడంతో రోగులు రోజు బంధువులు ఎక్కడ మాకు వైద్యం అందకుండా ఈ వైద్యులు చేస్తామని కరుకొండ గా చెప్పడంతో ఏమి దిక్కుతోచక ఇక్కడ వైద్యులు చెప్పే విధంగానే సర్దుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రోగులు రోగి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నిజానికి గతంలో ఉన్న సూపర్డెంట్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోనీ అన్ని విభాగాలకు సంబంధించిన హెచ్వోడి... ఆర్ ఎం ఓ... తోపాటు ఫిజీషియన్, సర్జన్, పీడియాట్రిక్, గైనకాలజిస్ట్, పలమాలజిస్ట్, సైకియాట్రిస్ట్, ఆర్థోపెడిక్ న్యూరాలజిస్ట్, రేడియాలజిస్ట్, పాతలోజిస్ట్ తో పాటు వివిధ విభాగాల సంబంధించిన వైద్యులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ విభాగాలకు సంబంధించిన రోగులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వస్తే తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రత్యేకంగా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.కానీ నూతనంగా ప్రభుత్వ జనరల్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని ఏ ఒక్క పెద్ద పెద్ద డాక్టర్లైన ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, తమ విభాలకు సంబంధించిన గదులకు హెచ్ ఓ డి లు అని తమ పేరుతో కూడుకున్న పలకలు బ్రహ్మాండంగా బిగిస్తున్నారు. ఏ ఒక్కరోజు కూడా ఆ గదులను తెరిచి కూర్చున్న దాఖలాలు లేవు.వారానికి ఒకసారి ఇలా రావడం రిజిస్టర్లు అన్ని సంతకాలు ఒకటే రోజు చేయడం అలా వెళ్ళిపోవడం జరుగుతుందని విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అత్యవసర సమయంలో శస్త్ర చికిత్సలు, మెరుగైన వైద్య సేవలు అందుతా యని ఆసుపత్రికి వస్తే మాత్రం రోగులకు రోగి బంధువులకు నిరాశే మిగులుతుంది.. ఇదే ఆస్పత్రిలో గతంలో ప్రైవేట్ ఆస్పత్రికి దీటుగా అన్ని రకాల శస్త్ర చికిత్సలు జరిగిన దాఖలాలు ఉంటే ప్రస్తుతం మాత్రం ఇక్కడ అలాంటి ఆపరేషన్లు జరగడంలేదని,,చికితకు సంబంధించిన ఆధునిక పరికరాలు అందుబాటులో లేవని, అంతేకాకుండా ప్రత్యేక నిపుణులైన వైద్యులు నియామకం చేయలేదని, రోగి బంధువులకు సమాధానం ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. మీకు ఇలాంటి శస్త్ర చికిత్సలు జరుపుకోవాలని ఉంటే హైదరాబాద్లోని ఉస్మానియా హాస్పిటల్ గాంధీ హాస్పిటల్, లేదా నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లాలని సలహాలు సూచనలు ఇస్తున్నారు.మీ దగ్గర డబ్బులు ఉంటే మాత్రం ఎలాంటి ఆలస్యం చేయకుండా ప్రైవేట్ ఆస్పత్రికి మెరుగైన వైద్యం అందాలంటే అది ఒకటే మార్గమని కరఖండుగా ప్రభుత్వ ఆసుపత్రులు వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి శస్త్రత చికిత్సలు చేయడానికి అవకాశం ఉన్నప్పటికీ ప్రత్యేక నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో నిజామాబాద్ మెడికల్ కళాశాలకు అనుబంధం ఉన్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్నత వైద్య శిక్షణ పొందుతున్న ఎస్సార్లు, మెడికో వైద్య విద్యార్థులు మాత్రం వారికి తోచినంత వైద్య పరిజ్ఞానంతో వైద్య చికిత్సలు అందజేస్తున్నారు.ఎవరైనా ఆవేదనతో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ గాని సంబంధిత అధికారులకు గాని ఫిర్యాదు చేయడానికి పోతే పట్టించుకునే నాధుడే లేడు. ఇప్పటికైనా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి సంబంధం కలిగి ఉన్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గాని, జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి తోపాటు ఎంపీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైద్యుల పనితీరుపై దృష్టి సారించి రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అదే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ఆత్మవిశ్వాసం ముందు అన్ని అవయవాలు తలవంచవలసిందే అని నిరూపించి విశ్వవిఖ్యాతి గాంచిన హెలెన్ కెల్లర్ ఎందరికో ఆదర్శం."

### ఆత్మవిశ్వాసం ఉన్న కొందరి చరిత్రే ప్రపంచ చరిత్ర అన్నట్లుగా,దృఢ సంకల్పం, కృషి, పట్టుదల మరియు సడలని ఆత్మవిశ్వాశానికి మరో పేరుగా నిలిచిన మహిళ హెలెన్ కెల్లర్.

వికలాంగుల ప్రపంచంలో శక్తి వంతమైన వెలుగుగా ప్రవేశించి ఆత్మబంధువుగా వారిలో ధైర్యాన్ని నింపి,మనోనిబ్బరాన్ని పెంచి,ప్రపంచం ముందు తలెత్తుకొని నిలిచేలా ఆశయాన్ని పెంపొందించిన హెలెన్ కెల్లర్ అంధులకు, బధిరులకు, మూగవారికి మార్గదర్శిగా,వికలాంగుల ఉద్యమాల సారథిగా ప్రపంచ స్థాయిలో పేరొంది ఎందరెందరికో స్ఫూర్తినిచ్చిన మహిళామణి.

చూపు, వినికిడి, మాట పోగొట్టుకొని పూర్తి వికలాంగురాలై హెలెన్ ఈ ప్రపంచాన్ని చూడలేదు,ఏ శబ్దాన్ని వినలేదు,అయినా అన్నీ అవయవాలు బాగున్న వారందరి కంటే మహోన్నత స్థాయిలో జీవించి, పట్టుదలతో సాధింపలేనిది ఏదీ లేదని తన జీవితం ద్వారా నిరూపించి ప్రపంచ పౌరులందరికీ ఆదర్శముగా నిలిచింది హెలెన్. వికలాంగుల కష్ట సుఖాల మీదనే కాక, మహిళల హక్కులను గూర్చి ఎన్నో రచనలు చేసి, మహిళా హక్కుల సాధనకు స్వయంగా ఉద్యమాలు నడిపి, "ది స్టోరీ ఆఫ్ మై లైఫ్" గ్రంథ రచనతో తన పుస్తక రచనలకు శ్రీకారం చుట్టి అనేక ప్రఖ్యాత రచనలను అందించి, అవిటి తనానికి అంధత్వానికీ మూలం పేదరికమనీ, అదిలేని సమాజ స్థాపన ద్వారా వికలాంగుల సమస్యల పరిష్కారం సాధ్యమనీ, అది సమసమాజ స్థాపన ద్వారానే సాధ్యమనీ దృఢంగా విశ్వసించి వికలాంగుల ఉజ్వల భవిష్యత్తుకు విశేష కృషి చేసిన ధీరవనిత, ఉద్యమకర్త, ఉపన్యాసకురాలు హెలెన్ కెల్లర్.హెలెన్ ఆడమ్స్ కెల్లర్ జూన్ 27, 1880 న అమెరికాలోని అలబామా రాష్ట్రంలోని టస్కాంబియా అనే ప్రాంతంలో జన్మించింది. ఏడాదిన్నర గడిచిన తర్వాత పెద్ద జబ్బు చేసి, మెదడు తీవ్ర రుగ్మతకు గురై క్రమక్రమంగా చూపు, వినికిడి తర్వాత మాట్లాడేశక్తిని కోల్పోయింది. మూడేళ్ళ వయసులో ఒకరోజు పొయ్యి దగ్గర బట్టలు అంటుకొని కనుబొమ్మలు, జుట్టు, నుదురు కాలాయి. హెలెన్ నాన్నగారు బాల్టమోర్ పట్టణంలోని ప్రఖ్యాత నేత్ర వైద్యుని సలహాపై అలగ్జాండర్ గ్రాంహంబెల్ వద్దకు హెలెన్



ను తీసుకెళ్లగా,ఆయన సలహా మేరకు అంధులకు విద్య నేర్పే "పెర్కిన్స్ ఇనిస్టిట్యూట్" యాజమాన్యాన్ని తన కూతురుకు విద్య నేర్పే అధ్యాపకురాలిని తన ఇంటివద్దకు పంపుమని కోరగా,కెల్లర్ కు విద్యాబుద్ధులు నేర్పించ డానికి అన్నె మాన్స్ ఫీల్డ్ సలీవాన్ ను నియమించారు. దృష్టి లేని జీవితం వృధాఅని భావించే వారికి కాంతికిరణంగా హెలెన్ ముందుకెళ్లింది.అచంచలమైన ఆత్మ నిబ్బరంతో, అత్యద్భుత ధారణా శక్తితో టీచర్ బోధనలను బాగా ఆకళింపు చేసుకొనిసాధన చేసింది.బ్రెయిలీ లిపితో వినికిడి, మాట కూడా లేని కెల్లర్ ఈ పద్ధతిలో రాయటం,నేర్చు కోవడానికి ఎంతో కష్టపడింది. అయినప్పటికీ సలీవాన్ నేర్పగలిగింది, ప్రతి భావాన్ని అంశాన్నీ అరచేతిలో రాయడం, దానిని గ్రహించి కెల్లర్ పట్టుదలగా నేర్చుకోవడంతో అనతి కాలంలోనే బ్రెయిలీ లిపిలో అనాటికి ఉన్న పుస్తకాలన్నీ చదువగలిగింది.

సీవాన్ అధ్యాపకురాలుగా ఉండగా మూడేళ్లలోనె బ్రెయిలీ లిపి ద్వారా అన్నిపుస్తకాలు చదువుచు1900 లో కాలేజిలో అడుగు పెట్టి బి.ఎ పట్టాను కూడా పొందింది. కాలేజీలో కూడా తన తరగతులన్నిటికీ తన టీచర్ ను వెంటబెట్టుకెళ్లి,అనితర సాధ్యాన్ని కూడా సుసాధ్యం చేసి విద్యాభ్యాసం ముగించింది.

జ్ఞాన సముపార్జన కోసం అనేక గ్రంథాలను చదువుచు, ఇతర భాషల గ్రంధాలను అనువదిస్తూ స్వంత రచనలు ప్రారంభించి,జర్మన్, ఫ్రెంచ్, ఇటాలియన్ భాషలు కూడా నేర్చుకుంది.1914 నుంచి ప్రపంచ దేశాల పర్యటనలు ప్రారంభించి,1968 నాటికి ఈమె మొత్తం 39 దేశాలలో పర్యటనలు జరిపారు. ఇందులో భాగంగా1955లో భారత దేశ పర్యటన చేసి ఎందరో ఇలాంటి వారికి మనోధైర్యం కల్గించారు.

ప్రతి ఒక్క అంశం నేర్చుకోవాలన్న తపన ఈమెలో వయసు పెరుగుతున్న కొద్దీ పెరిగింది. తన శారీరక మానసిక శక్తులన్నిటినీ కేంద్రీకరించి, చేతి వేళ్ళ సాయంతో తన మనోభావాలను ఎదుటి వారికి అర్థంకాగల రీతిలో చెపుతున్న సందర్భములో నార్వేలో ఒక మూగ మహిళ మాట్లాడటం నేర్చుకోగలిగింది అనే విషయం తెలుసుకొని తానూ మాట్లాడటం నేర్చుకోవాలని కఠోరశ్రమ చేసింది. అయితే నార్వే మహిళ మూగదైనా, చూపు చక్కగా ఉన్నదనీ, ఇతరులు మాట్లాడేటప్పుడు పెదాల కదలికలను అనుకరించి నిత్య సాధనతో సాధించిందనీ, మరి చూపు లేనప్పుడు సాధ్యపడదని టీచర్ వారించినా వినకుండా,మాట్లాడటం నేర్పే టీచర్ను నియమించుకుని, ఆమె మాట్లాడు తుంటే ఆమెముఖం, పెదాలు, నాలుక, గొంతు నాళాలు ఏ విధంగా కదులు తున్నాయో,తన వేళ్ళతో తడిమి తెలుసుకొని తానూ ఆ విధంగా అనుకరించి విపరీత శ్రమతో సాధన చేయగా, కఠోరశ్రమతో రానురాను ఈమె స్వరపేటికకదిలి, స్వరంలో స్పష్టత వచ్చి,మరికొద్ది కాలానికి మహావక్త కాగలిగింది.

మనోబలం,పట్టుదలలే ఆక్సిజన్ గా ఉపయోగించు కుంటూ, కాలక్రమేణా అందరి మాదిరి గానే చెస్ ఆడటం, గుర్రపు స్వారీ చేయటం, మొదలైనవి నేర్చుకుంటూ, సంగీత కచేరీలు,సభలు, సమావేశంలో పాల్గొంటూ, బధిరత్వాన్ని జయించే అద్భుతమైన శక్తిని కూడా అందుకున్నారు. ఈమెను పరిచయం చేసుకుంటూ కరచాలనం చేస్తే ఆ స్పర్శ ద్వారా ఆ వ్యక్తిని చాలాకాలం తరువాత కూడా పసికట్టి ఫలానా అని చెప్పగలిగేవారు. ఈమె తన చేతి వేళ్ళద్వారా గొంతును తాకుతూ లేదా మనిషి నడుస్తున్నప్పుడు సహజంగా ఏర్పడే ప్రకంపనాల తారతమ్యాలను అనుసరించి ఆ వ్యక్తి సహజ స్వభావాన్ని అంచనా వేసేగొప్ప ప్రజ్ఞ సంపాదించింది. తన జీవితాన్ని అంధుల సేవకు స్వచ్ఛందంగా అంకితం చేసి, అమెరికన్ ఫౌండేషన్ ఫర్ ద బ్లైండ్ సంస్థను స్థాపించి, దాని నిధి సేకరణకు ప్రపంచ వ్యాప్తంగా పర్యటించి, సమావేశాలు, సదస్సులను నిర్వహించి,భారీ స్థాయిలో నిధులు సేకరించివికలాంగుల ఉద్ధరణకు వ్యయం చేసింది. వికలాంగులను దయా దాక్షిణ్యాలతో పోషించటం కాదు వారికి మనోధైర్యాన్ని ఇవ్వడమే కర్తవ్యం అని, వారి స్వశక్తితో వారు నిలబడే అవకాశాల ఇవ్వడం ద్వారా వారిలో ఆత్మస్థయిర్యం, మనో నిబ్బరం కల్పించడమే ఈ సమస్యకు సముచిత పరిష్కారమని కెల్లర్ ప్రగాఢంగా విశ్వసించారు.

1902 లో ప్రారంభించిన రచనా వ్యాసంగాన్ని జీవిత పర్యంతము కొనసాగించి,"ద స్టోరీ ఆఫ్ ద డార్క్‌నెస్" అనంతరం మై రెలిజియన్, ద వరల్డ్ ఐ లివ్ ఇన్, అవుట్ ఆఫ్ ద డార్క్‌నెస్, ద ఓపెన్ డోర్, లెట్ అజ్ హావ్ ఫెయింగ్, ద సాంగ్ ఆఫ్ ద స్టోరీ వెల్ మొదలైన పుస్తకాలను వెలువరించింది. అమెరికా దేశపు అత్యున్నత అవార్డ్ "ద ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్" అవార్డు,పిలిప్పీన్స్ దేశపు " గోల్డెన్ హార్ట్ " అవార్డు, లెబనాన్ దేశపు "ఆర్డర్ ఆఫ్ క్రాస్" అవార్డు,జపాన్ ప్రభుత్వం వారి "సీక్రెట్ ట్రిషర్" అవార్డు,బ్రెజిల్ దేశపు ఆర్డర్ ఆఫ్ క్రాస్ అవార్డు, ప్రపంచంలో ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలలో డాక్టరేట్లు ఎన్నో లభించాయి.

1887 మార్చి 7 న చదవడం ప్రారంభించి,1900 లో కళాశాలలో చేరి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, రచయితగా వికలాంగుల సమస్యలను, స్త్రీ హక్కులను గూర్చి పత్రికలలో వ్యాసాలు రాసి, అంధులకు, బధిరులకు, మూగ వారికి ఏకైక ప్రతినిధిగా అనేక సేవా కార్య క్రమాలను చేపట్టిన కెల్లర్ 1968 జూన్ 1న మరణించారు.

"ఆత్మవిశ్వాసం ముందు అన్ని అవయవాలు తలవంచవలసిందే అని నిరూపించి విశ్వవిఖ్యాతి గాంచిన హెలెన్ ఎందరికో ఆదర్శం."

గడప రఘుపతిరావు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత. 9963499282.

# భాషా, సాహిత్య సంపద పరిరక్షణ బాధ్యత అందరిదీ

## –సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన భారత మాజీ ఉప రాష్ట్రపతి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత ఎం. వెంకయ్యనాయుడు.

కడప, నవంబర్ 2(భారత శక్తి) : భాషా, సాహిత్య సంపదను భావితరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని భారత మాజీ ఉప రాష్ట్రపతి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత ఎం. వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం కడప సి.పి.బ్రౌన్ సాహిత్య పరిశోధన గ్రంథాలయాన్ని భారత మాజీ ఉప రాష్ట్రపతి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత ఎం. వెంకయ్యనాయుడు సందర్శించారు.ఆయనతో పాటు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు డా. జస్టిస్ వెంకట జ్యోతీర్మయి ప్రతాప, కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, వైవియూ విసి.ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, కేంద్ర సాహిత్య ఆకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, శతావధానులు డా. మెడసాని మోహన్, రేవూరి అనంత పద్మనాభ గారు, 20 లక్షల పుస్తకాలను సేకరించిన అంకె గౌడ, ఆకాశవాణి పూర్వపు సంచాలకులు, గుమ్మడి గోపాలకృష్ణ గారు, ఎస్బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ హేమ, జానుమద్ది సాహితీపీఠం నిర్వాహకులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు సిపి బ్రౌన్ భాషాపరిశోధన కేంద్ర గ్రంథాలయ భవనంలోని జనుమద్ది సాహితీ పీఠం, గ్రంథాలయంలోని అన్ని విభాగాలను సందర్శించి గ్రంథ పరిమళాన్ని ఆస్వాదించారు.ముందుగా యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రంలో జానుమద్ది సాహితీపీఠం వారి సౌజన్యంతో ప్రతిష్టించిన తెలుగు సూర్యుడు, తెలుగు భాషా సముపార్జకుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ గారి విగ్రహాన్ని పరిశీలించిన అనంతరం సి.పి. బ్రౌన్ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛాయాత్రాలను ఒక్కొక్కటిగా తిలకించారు. అంతేకాకుండా గ్రంధాలయంలో నిక్షిప్తం చేసిన అమూల్యమైన, వెలకట్టలేని పురాతన తాళపత్ర గ్రంథ నిధిని,



పరిశోధనా గ్రంథాలను, పలు రకాల గ్రంథాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు బాషా సాహితీ సౌరభంలో మణి దీపంలా వెలుగొందుతున్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం తనకు చాలా సంతృప్తినిచ్చిందన్నారు.యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రం విస్తరణాభివృద్ధికి, యూనివర్సిటీ భాషా పరిశోధక యంత్రాంగం చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం ఆదరణ, ఔన్నత్యాన్ని కోల్పోయే స్థితిలో ఉన్న తెలుగు భాష సాహిత్యాన్ని పునర్లిఖించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం "చార్లెస్ ఫిలిప్ బ్రౌన్" అని ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కే ఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు డా. జి. పార్వతి, లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3న జరిగేకలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి:తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు- మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట,భారత శక్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 2:



మొంథా తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు,వరదలు ,ఈదురు గాలులు వల్ల జిల్లా వ్యాప్తంగా వేలాదిఎకరాల్లో వ్యవసాయ పంటలు, ఉద్యాన పంటలు నష్టపోయాయని దెబ్బతిన్న పంటలను సర్వే జరిపి రైతాంగానికి నష్టపరిహారం వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 3న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తూఫాన్ వలన వరి కోత సమయం లో క్రింద పడి మొకాలు లోతు వర్షం నీరు నిల్వ ఉండి మొలకలు వచ్చాయి అని అన్నారు. కొన్ని పంటలు ఎందుకు పనికి రాకుండా పోయినాయి అన్నారు.నష్ట పరిహారాల నమోదులో స్వంత భూములు కలిగిన సాగు దారుల తోపాటు వాస్తవ సాగు దారులైన కౌలు రైతులను గుర్తించి పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో వరి, మిర్చి, పత్తి,కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టి ముందస్తుగా కౌలు చెల్లించి పంటలు పండించారని, చేతికొచ్చే సమయానికి తుఫాను ప్రభావం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన దెబ్బతిన్న అన్ని పంటలను సర్వే చేసి ఎకరానికి ఆహార పంటలకు రూ. 50,000 వాణిజ్య పంటలకు రూ. 75000, ఉద్యాన పంటలకు రూ.లక్ష చొప్పున పరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మండలాలలో పంట ముప్పై మూడు శాతం దెబ్బతింటే మాత్రమే పంటల పరిహారం అందించే నిబంధనలు సడలించి గ్రామం, సర్వే నెంబర్ ఆధారంగా దెబ్బతిన్న పంట నమోదు చేసి పరిహారం అందించాలి అని కోరారు, సిసిఐ కొనుగోలు నిబంధనలు సడలించి రంగు మారిన పత్తిని, గుడ్డుపత్తిని, మరియు వరి ధాన్యాన్ని మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# "అందరూ ఆచరించదగినది చాతుర్మాస్య గోపద్మ వ్రతం"

## ప్రముఖ ప్రవచనకర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు బ్రహ్మశ్రీ చౌడూరి నరసింహారావు

హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 02:


సనాతన హైందవ సంప్రదాయంలో చాతుర్మాస్య గోపద్మం వ్రత దీక్షను జాతి, లింగ, వయో బేధం లేకుండా ఆధ్యాత్మిక చింతనాపరులందరూ పాటించవచ్చునని, శ్రావణ శుక్ల ఏకాదశి (దేవశయన ఏకాదశి) నాడు శ్రీమహావిష్ణువు యోగనిద్రను ఆరంభించి కార్తిక శుక్ల ఏకాదశి (దేవ ఉత్థాన ఏకాదశి) నాడు యోగనిద్ర నుండి మేలుకొంటాడని, శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ, కార్తిక ఈ నాలుగు మాసాల్లోని ఏడు ఏకాదశి తిథుల్లో చాతుర్మాస్య వ్రత నియమాలతో, ఉపవాసాలతో, ఎవరైతే భక్తి శ్రద్ధలతో ఈ వ్రతం చేస్తారో.. వారు తప్పక శ్రీహరి సాయుజ్యం పొందుతారని భవిష్య, స్కంద పురాణాలలో చెప్పబడిందని ప్రముఖ ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు బ్రహ్మశ్రీ చౌడూరి నరసింహారావు అన్నారు. కార్తిక మాసం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్, శ్రీ శివ మార్కండేయ దేవాలయం మరియు వనస్థలిపురం భక్త సమాజం సంయుక్తంగా శనివారం నాడు వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ శివ మార్కండేయ దేవాలయం లో ఏర్పాటు చేసిన కార్తిక ప్రవచన సప్తాహల్లో భాగంగా "చాతుర్మాస్య వ్రత దీక్ష" పై ప్రవచనం చేస్తూ శ్రీ నరసింహారావు పై విధంగా అభిప్రాయపడ్డారు. హిందూ ధర్మంలో ఆచరించే వ్రతం, పూజ, దీక్ష విధానాల గురించి, వాటి మధ్య గల వ్యత్యాసాల గురించి, హిందూ ధర్మ పరిరక్షణ గురించి, కుటుంబ వ్యవస్థ గురించి ఎంతో సరళంగా వివరించారు. అనాదిగా చాతుర్మాస్య వ్రతం కొనసాగుతుందని, చాతుర్మాస్య వ్రత వైశిష్ట్యాన్ని అనేక ఉదాహరణలతో, మధ్య మధ్యన పిట్ట కథలతో, ఈ వ్రతాన్ని ఆచరించి ముక్తి పొందిన హరిశ్చంద్ర మహారాజు, సుభద్రాదేవి, నారేళ్ల నాచి మొదలైన భక్తుల కథలను ఎంతో రమ్యంగా చక్కటి భాషా నైపుణ్యంతో ప్రవచన కర్త వివరించిన తీరు పాల్గొన్న భక్తులను, కాలనీవాసులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రవచనానికి



ముందు ప్రవచనకర్త శ్రీ నరసింహారావును తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మాచార్య, శ్రీ శివ మార్కండేయ దేవాలయం అధ్యక్షులు మరియు ఆలయ కమిటీ సభ్యులు ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చౌడూరి నరసింహారావును పుష్పమాలాలంకృతులను గావించారు. సుమారు గంటన్నర పాటు అనర్గళంగా సాగిన శ్రీ నరసింహారావు ప్రవచనం భక్తులను బాగా ఆలోచింపజేసింది. పిమ్మట ప్రవచన కర్తను శాలువాతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని టిటిడి ధర్మాచార్య సుగ్గన శ్రీరాములు సమన్వయంతో శ్రీ శివ మార్కండేయ దేవాలయం అధ్యక్షులు శ్రీ వ్యాన సత్యనారాయణ మరియు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహణ సహకారం అందించారు. చివరగా వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు శ్రీ సిహెచ్ వి ఆర్ కె మూర్తి వందన సమర్పణ చేశారు.


# ఆశయం శాశ్వతం - లక్ష్యం తాత్కాలికం - ఆచరణ కీలకం: పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), నవంబర్ 02:



ఆశయం శాశ్వతం, లక్ష్యం తాత్కాలికం కాగా ఆచరణ కీలకం అని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో ఆశయం -లక్ష్యం-ఆచరణ అనే అంశంపై క్లాస్ బోధించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మనుషులందరికీ ఆశయం శాశ్వతం, సమానం అని పల్లా కొండలరావు అన్నారు. ప్రకృతిని ప్రజలను కాపాడుకోవడమే ఈ ప్రపంచంలో అత్యుత్తమ ఆశయమన్నారు. ఆశయానికి ప్రయాణం మాత్రమే ఉంటుంది తప్ప గమ్యం ఉండదన్నారు. ఎప్పటికప్పుడు మెరుగైన సమాజం నిర్మించుకోవడం, అంతరాలు, అసమానతలు,పీడన, దోపిడి, ఆధిపత్యం తొలగించుకునేలా ప్రజల్లో చైతన్యం పెంచేలా స్టడీ సర్కిల్ సభ్యులు కృషి చేయాలని కోరారు. ప్రకృతిని ప్రజలను కాపాడేందుకు ఉపయోగపడే వివిధ అంశాలపై చర్చించడం, క్లాసులను బోధించే టీచర్లను తయారుచేయడం లక్ష్యంగా పెట్టుకుని పని విభజన చేసుకుని లక్ష్య సాధన దిశగా ఆచరణ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. పని విభజనలో భాగంగా ఈరోజు నేనేం చేయాలి అనేది వర్క్ ఎక్స్పీరియన్స్ డైరీ వ్రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆశ ఆకాశంలో పని పాతాళంలో ఉంటే ఏ లక్ష్యం సాధించలేమన్నారు. లక్ష్య సాధనలో ఆచరణే కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతతో పని చేసి సమిష్టిగా శ్రమిస్తే లక్ష్యం సాధించడం తేలిక అవుతుందన్నారు. లక్ష్యం తాత్కాలికం, మధ్యంతరం , దీర్ఘకాలికం అనేవిగానూ వ్యక్తిగత, సమిష్టి లక్ష్యాలుగా ఉంటుంటాయనీ అయితే అంతిమంగా ఏ లక్ష్మమైనా ఆశయానికి లోబడి ఉండాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, గండు సైదులు, మురళీ, ఉప్పర శ్రీను, బూర్గుల అప్పాచారి, చలమల హరికిషన్ రావు, గుగులోతు నరేష్, ఏసుపోగు బాబు, రామారావు , బిళ్ళా విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

# 'పెద్ది'లో జాన్వీ కపూర్ రోల్ ఇదే.. ఆకట్టుకునేలా లుక్స్




రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' . ఇందులో హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ఆమె అచ్చియ్యమ్మ పాత్రలో కనిపించనుందని తెలియజేస్తూ చిత్ర బృందం రెండు స్టిల్స్ విడుదల చేసింది. ఫైర్‌బ్రాండ్ అని పేర్కొంది.

ఈ చిత్రంలో దేనికీ భయపడని అమ్మాయిగా జాన్వీ నటిస్తున్నట్టు పోస్టర్లు, టీమ్ పెట్టిన క్యాప్షన్ బట్టి అర్థమవుతోంది. ఉప్పెన' తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రమిదే. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో క్రీడా కథాంశంతో రూపొందిస్తున్నారు. ప్రముఖ నటుడు శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తుండటం విశేషం. చరణ్- బుచ్చిబాబు కాంబినేషన్‌కు మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ యాడ్ కావడంతో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సెర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.



# సల్మాన్ సినిమాలో అమితాబ్.. క్లారిటీ ఇచ్చిన దర్శకుడు

కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వైరలవుతోన్న వార్తకు 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' దర్శకుడు అపూర్వ లఖియా చెక్ పెట్టారు. సల్మాన్ ఖాన్ నటిస్తోన్న 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'లో మరో అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ ఉన్నారంటూ వస్తోన్న వార్తలపై దర్శకుడు తాజాగా స్పందించారు. ఆ వార్తలన్నీ రూమర్సేనని స్పష్టతనిచ్చారు.

అపూర్వ లఖియా ఇటీవల అమితాబ్ బచ్చన్‌తో ) దిగిన ఒక ఫొటో తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. 'బిగ్‌బీ నాకు ఏం చెబుతున్నారో ఎవరైనా ఊహించగలరా?' అని క్యాప్షన్ పెట్టారు. దీంతో అందరూ 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'లో అమితాబ్ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు భావించారు. తాజాగా దీనిపై అపూర్వ క్లారిటీ ఇచ్చారు. తమ షూటింగ్ జరిగే ప్రదేశంలోనే అమితాబ్ మరో వాణిజ్య ప్రకటన చిత్రీకరణ కోసం వచ్చారని తెలిపారు. ఆ సందర్భంగా ఆయన్ని కలిసి ఫొటో దిగి కాసేపు మాట్లాడినట్లు చెప్పారు. దీంతో ఈ వార్తలకు చెక్ పడింది. ఇక ఈ సినిమా విషయానికొస్తే.. 2020 జూన్‌లో తూర్పు లద్దాఖ్ సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో భారత్, చైనా జవాన్ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఆ ఘర్షణల్లో 20 మంది భారత జవాన్లు అమరులయ్యారు. ఈ ఘర్షణలపై అపూర్వ లఖియా 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' రూపొందిస్తున్నారు.



# సల్మాన్ ఖాన్‌తో భారీ ప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్న దిల్ రాజు .

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు మరోసారి భారీ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. డిస్ట్రిబ్యూటర్‌గా ప్రారంభమైన ఆయన ప్రయాణం, ఇప్పుడు టాలీవుడ్ అగ్ర నిర్మాతల జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌తో పాటు దిల్ రాజు డ్రీమ్స్ అనే కొత్త విభాగం ద్వారా యంగ్ టాలెంట్‌కి అవకాశాలు కల్పిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల 'గేమ్ ఛేంజర్' ,'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి ప్యాన్-ఇండియా స్థాయిలో ప్రాజెక్ట్‌లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో పలు బడా హీరోలతో సినిమాలు తెరకెక్కించే ప్రణాళికలో ఉన్న ఆయన, ఈసారి బాలీవుడ్ వైపు దృష్టి సారించారు.

వివరాల్లోకి వెళ్తే దిల్ రాజు బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్‌తో భారీ చిత్రాన్ని నిర్మించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని వినికిడి. వీరిద్దరి కాంబినేషన్‌లో క్లాస్ టచ్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని టాక్. ఇప్పటికే సల్మాన్ ఖాన్ స్క్రిప్ట్‌ను విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభం కానుందని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపిక, టెక్నీషియన్ల వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు.

ఇక సల్మాన్ రెమ్యునరేషన్ విషయానికి వస్తే .. ఈసారి లాభాల్లో వాటా తీసుకోవడానికి అంగీకరించారని వార్తలు వస్తున్నాయి. దిల్ రాజు ఈ ప్రాజెక్ట్‌ను భారీ బడ్జెట్‌తో నిర్మించాలనుకుంటున్నారని, సినిమాని ప్యాన్-ఇండియా లెవెల్‌లో విడుదల చేయాలనే లక్ష్యంతో ఉన్నారని టాక్. గతంలో 'హిట్', 'జెర్సీ' వంటి సక్సెస్‌ఫుల్ రీమేక్‌లతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న దిల్ రాజు, ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో కలిసి మళ్లీ బాలీవుడ్ మార్కెట్‌లో తన ముద్ర వేయడానికి రెడీ అవుతున్నారు. దిల్ రాజు %-% వంశీ పైడిపల్లి సల్మాన్ ఖాన్ కాంబినేషన్‌లో రాబోతున్న ఈ భారీ యాక్షన్ డ్రామా ఇప్పటికే ఇండస్ట్రీలో

# 'కన్నొదిలి కలనొదిలి..'



%అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12 ఎరైల్వే కాలనీ'. ఈనెల 21న థియేటర్లలో విడుదల కానుంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో 'పొలిమేర' సిరీస్‌తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు.

మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించడానికి మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'కన్నొదిలి కలనొదిలి'ని విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ట్రాక్ లవ్ ఫీలింగ్‌ని అందంగా హైలైట్ చేస్తుంది. భీమ్స్ సాఫ్ట్ కంపోజింగ్ ఇన్‌స్టంట్ హిట్ అయ్యింది. హేషమ్ అబ్దుల్ వహాబ్ వోకల్స్ ఈ పాటకు అదనపు ఆకర్షణ తీసుకొచ్చింది.

ఆయన వాయిస్ మ్యాజిక్‌లా ఉంటే, దేవ్ పవార్ సాహిత్యం అద్భుతంగా ఉంది. అల్లరి నరేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల మధ్య కెమిస్ట్రీ లవ్లీగా ఉంది. విజువల్స్ చాలా ప్లజెంట్‌గా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌లు సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ సినిమా ఎమోషన్స్, ప్రేమ, థ్రిల్ ఎలిమెంట్స్‌తో మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనీష్ కురువిల్లా, మధుమణి తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి నిర్మాత: శ్రీనివాస చిట్టూరి, సమర్పణ: పవన్ కుమార్, కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, షోరన్నర్: డాక్టర్ అనిల్ విశ్వనాథ్, ఎడిటర్- డైరెక్టర్: నాని కాసరగడ్డ, డిఓపి: కుశేందర్ రమేష్ రెడ్డి, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, వీఎఫ్ఎక్స్: త్రివేణి కాసరగడ్డ (నియో స్టూడియోస్).

# ఒకరోజు ముందుగానే రామ్ పోతినేని 'ఆంధ్ర కింగ్ తాలూకా' .?



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా వస్తున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంపై అంచనాలు భారీగా నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నెలాఖరున థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్న ఈ సినిమా నిర్మాణానంతర పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాతలు తాజాగా సినిమా విడుదల తేదీని ఒక రోజు ముందుకు జరిపేందుకు ఆలోచిస్తున్నట్లు సమాచారం.

నిర్మాతలు మొదట ప్రకటించిన ప్రకారం ఈ చిత్రం నవంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కావాల్సి ఉంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఒక రోజు ముందుగానే (నవంబర్ 27న) ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. రామ్ అభిమానులు మాత్రం ఈ అప్‌డేట్‌పై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమా నుంచి థర్డ్ సింగిల్ 'చిన్ని గుండెలో' అనే మెలోడీని మేకర్స్ విడుదల చేయగా.. ఈ పాట ప్రస్తుతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. పి. మహేశ్‌బాబు ('మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేమ్) దర్శకత్వం వహిస్తున్నాడు.

# 'నేను రెడీ'కి మిక్కీ మ్యూజిక్




'నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్' వంటి చిత్రాలతో ఆకట్టుకున్న హీరో హవీష్ తాజాగా నటిస్తున్న చిత్రం 'నేను రెడీ'. 'సినిమా చూపిస్తా మామా, నేను లోకల్, ధమాకా, మజాకా' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన త్రినాధ రావు నక్కిన ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా హార్నిక్స్ ఇండియా ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది. మెలోడీ స్పెషలిస్ట్ మిక్కీ జె మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు.

మాస్ డైరెక్టర్ త్రినాధ రావు నక్కిన, మెలోడీ కంపోజర్ మిక్కీ జె మేయర్ కలిసి పని చేయడంతో ఈ సినిమాలో మాస్, మెలోడియస్ ట్యూన్‌ల కలయికను ఆశించవచ్చు అని వేరే చెప్పక్కర్లేదు. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే విడుదలైన 'నేను రెడీ' అనే టైటిల్ మంచి రెస్పాన్స్‌తో ఈ చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది. శ్రీలక్ష్మి, గోపరాజు రమణ, హరితేజ, మహతి, రూప లక్ష్మి, జయవాణి, మాణిక్ రెడ్డి, బలగం, సత్యనారాయణ, రోహన్ రాయ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: త్రినాధరావు నక్కిన, నిర్మాత: నిఖిల కోనేరు, డీఓపీ : నిజార్ షఫీ, సంగీతం: మిక్కీ జె మేయర్, కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్, ఎడిటర్: ప్రవీణ్ పూడి, యాక్షన్: రామకృష్ణ.

# యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



%త్రినాథ్ కటారి హీరోగా, ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఇట్లు మీ ఎదవ'. వెయ్యేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్. సాహితీ అవంచ హీరోయిన్. సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై బళ్లారి శంకర్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇది. శుక్రవారం జరిగిన ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో, దర్శకుడు త్రినాథ్ కటారి మాట్లాడుతూ,'మేము ఒక మంచి సినిమా చేసాం. ఈ సినిమాకి కథే హీరో. ఇందులో నేను ఎదవ అని ఒక క్యారెక్టర్ చేశాను. ఇది ఒక తండ్రీ కొడుకులు కథ, తండ్రీ కూతుర్ల కథ, ఒక అమ్మాయి అబ్బాయి కథ.. ఈ ముగ్గురు మధ్య ఉండే లవ్ స్టోరీ. నిర్మాత బళ్లారి శంకర్ చాలా మంచి వ్యక్తి. పట్నాయక్‌కి ఈ కథ చెప్తున్నప్పుడే ఒక హిట్ సినిమాకి పనిచేయబోతున్నాం అని చెప్పారు. అది చాలా ఆనందాన్నిచ్చింది. ఈ సినిమాలో అందరం మంచి పాత్రలు చేశాం. అందరికీ కనెక్ట్ అయ్యే యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. 100% మిమ్మల్ని అందరినీ ఎంటర్టైన్ చేస్తాం' అని తెలిపారు. 'ఈ సినిమా కథ విన్నాను. నాకు బాపు సినిమా చేసే అవకాశం లేకుండా పోయింది. ఈ సినిమా చేస్తే ఆ కోరిక తీరుతుందనే ఫీలింగ్ వచ్చింది.

త్రినాత్ డెడికేటెడ్‌గా, ప్యాషనేట్‌గా ఈ సినిమాకి పనిచేశారు. ఈ సినిమాకి టైటిల్ సూచించింది కూడా నేనే. కథ విన్నప్పుడే హిట్ వైబ్ వచ్చింది. ఈ సినిమా చూసిన తర్వాత ఇంతకంటే మంచి టైటిల్ మరొకటి లేదనిపించింది. ఇది యూత్ అందరికీ తెగ నచ్చుతుంది. యూత్ వాళ్ళ పేరెంట్స్‌ని కూడా తీసుకెళ్లి చూపించే సినిమా అవుతుంది. సినిమా క్లైమాక్స్‌లో మీరు ఊహించని అద్భుతమైన కంటెంట్ ఉంటుంది. నటీనటులందరూ అద్భుతంగా చేశారు. ఈ సినిమాకి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇవ్వడంలో చాలా ఎంజాయ్ చేశాను. టెక్నీషియన్స్ అందరూ చాలా అద్భుతమైన వర్క్ ఇచ్చారు' అని మ్యూజిక్ డైరెక్టర్ ఆర్.పి పట్నాయక్ చెప్పారు. హీరోయిన్ సాహితీ మాట్లాడుతూ,.'చాలా బ్యూటీఫుల్ స్టోరీ ఇది. చాలా మంచి ఎమోషన్స్ ఉంటాయి. అందరూ ఎంజాయ్ చేసే సినిమా ఇది' అని తెలిపారు. నిర్మాత బళ్లారి శంకర్ మాట్లాడుతూ,'ఇది నా ఫస్ట్ సినిమా. పట్నాయక్ మ్యూజిక్ అందించడం చాలా ఆనందంగా ఉంది. మాకు సపోర్ట్ చేస్తున్న డైరెక్టర్ బుచ్చిబాబు, హీరో శ్రీకాంత్, నిర్మాత కేఎస్ రామారావుకి కృతజ్ఞతలు. మా సినిమాని అందరూ అదరిస్తారనే నమ్మకం ఉంది' అని అన్నారు.



# ప్రపంచకప్ మనదే

## సఫారీతో ఫైనల్..



%ముంబయి: భారత మహిళల క్రికెట్‌లో సువర్ణాధ్యాయం లిఖితమైంది. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ఫలితం దక్కింది. తొలిసారి టీమ్‌ఇండియా ప్రపంచకప్ (%ఔశీఎవఅం ఔశీతీశ్రీస జబజూ%)ను ఒడిసిపట్టుకుంది. అత్యంత ఆసక్తిగా జరిగిన మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు అదరగొట్టింది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో చిత్తుచేసింది. దీంతో మైదానంలోని ఆటగాళ్లతో పాటు, టీవీ, మొబైల్ తెరలకు అతుక్కుపోయిన అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ ఉద్విగ్న క్షణం కోసం ఏళ్లతరబడి ఎదురుచూసిన భారతావని ఒక్కసారిగా పులకించిపోయింది.

సెమీస్‌లో సూపర్ విక్టరీతో ఫైనల్‌లో అడుగుపెట్టిన భారత్.. ఫైనల్‌లోనూ మరుపురాని ప్రదర్శన చేసింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. ఓపెనర్ షెఫాలీ వర్మ (87బీ 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58బీ 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45బీ 58 బంతుల్లో 8 ఫోర్లు) రాణించడంతో దక్షిణాఫ్రికాకు భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం 299 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు పరిమితం అయింది. కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) ఒంటరి పోరాటం చేసింది. తజ్మిన్ బ్రిట్స్ (23), సునె లూస్ (25), అనెరి డెర్క్‌సెన్ (24) పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 5, షఫాలీ వర్మ 2, శ్రీ చరణి ఒక్కో వికెట్ తీశారు.

**బౌలింగ్‌లోనూ అదరగొట్టిన దీప్తి శర్మ, షెఫాలీ..**

భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాకు తొలి వికెట్‌కు 51 పరుగులు చేసింది. తజ్మిన్‌తో కలిసి కెప్టెన్ లారా మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అయితే 9.3 ఓవర్ల వద్ద పరుగు తీసే క్రమంలో అమన్‌జోత్ కౌర్ అద్భుతమైన త్రోతో తజ్మిన్ రనౌట్‌గా వెనుదిరిగింది. అనంతరం వచ్చిన అన్నెకె బోష్‌ను శ్రీ చరణి బోల్తా కొట్టించింది. 62 పరుగుల వద్ద ఎల్బీగా వికెట్ల ముందు దొరకబుచ్చుకుంది. దీంతో దక్షిణాఫ్రికా స్వల్ప తేడాతో రెండు వికెట్లు కోల్పోవడంతో ఒత్తిడిలోకి వెళ్లింది. అయితే సునె లూస్‌తో జట్టు కట్టిన వోల్వార్ట్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. ఈ క్రమంలో 114 పరుగుల వద్ద షఫాలీ బౌలింగ్‌లో సునె (25: 31 బంతుల్లో 4 ఫోర్లు) ఔటైయింది. స్వల్ప తేడాతో మారిజానె కాప్ (4)ను సైతం షఫాలీ వర్మ ఔట్ చేసింది. 23వ ఓవర్ తొలి బంతికి రిచా ఘోష్‌కు క్యాచ్ ఇచ్చి కాప్ వెనుదిరిగింది. దీంతో ఆ జట్టు కష్టాల్లోకి జారుకుంది. ఆ తర్వాత వచ్చిన సినాలో జఫ్తా (16) దీప్త బౌలింగ్‌లో ఔటైంది. దీంతో ఆ జట్టు 148 పరుగులకు సగం వికెట్లు కోల్పోయి తీవ్ర ఒత్తిడిలోకి జారుకుంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అన్నెరి (35: 37 ఒక ఫోర్, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడింది. లారా, అన్నెరి కలిసి ఆరో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో 39.3 ఓవర్ల వద్ద దీప్తి బౌలింగ్‌లో అన్నెరి బౌల్డ్ అయింది. మరోవైపు 96 బంతుల్లో కెప్టెన్ లారా శతకం చేసింది. అనంతరం వోల్వార్ట్ దీప్తి బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. దీంతో దక్షిణాఫ్రికా ఓటమి ఖరారైంది.

**అనంతరం**

**షెఫాలీ, దీప్తి దూకుడు..** ఓపెనర్లు మంధాన, షెఫాలీ ఆరంభం నుంచి నిలకడగా ఆడి భారత్‌కు శుభారంభం అందించారు. హాఫ్ సెంచరీ ముంగిట స్మృతి ఔటైంది. దీంతో తొలి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అదే ఓవర్‌లో షెఫాలీ అర్ధ శతకం (49 బంతుల్లో) అందుకుంది.

తర్వాత జెమీమాతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది షెఫాలీ. సెంచరీ దిశగా సాగుతున్న ఆమెను అయబొంగా వెనక్కి పంపింది. కాసేపటికే జెమీమా కూడా పెవిలియన్ చేరింది. ఈ దశలో దీప్తి, హర్మన్‌ప్రీత్ కౌర్ నాలుగో వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యం అందించారు. మ్లాబా బౌలింగ్‌లో కౌర్ క్లీన్‌బౌల్డ్ అయింది. అమన్‌జ్యోత్‌ను డి క్లెర్క్ ఔట్ చేసింది.

దూకుడుగా ఆడిన రిచా ఘోష్ అయబొంగా వేసిన 49 ఓవర్‌లో ఔట్ కాగా.. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి దీప్తి రనౌటైంది. రిచా ఘోష్ (34బీ 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడింది. జెమీమా రోడ్రిగ్స్ (24), హర్మన్‌ప్రీత్ కౌర్ (20), అమన్‌జ్యోత్ కౌర్ (12) పరుగులు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయబొంగా ఖాకా 3, మ్లాబా, క్లో ట్రయాన్, నడిన్ డి క్లెర్క్ ఒక్కో వికెట్ తీశారు.

## ప్రొఫెషనల్ టెన్నిస్‌కు రిటైర్మెంట్ పలికిన రోహన్ బోపన్న



భారత టెన్నిస్ లెజెండ్ రోహన్ బోపన్న ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత టెన్నిస్‌పై చెరగని ముద్ర వేసిన 45 ఏళ్ల బోపన్న రెండు దశాబ్దాలకుపైగా కెరీర్‌ను కొనసాగించాడు. అతని చివరి మ్యాచ్ పారిస్ మాస్టర్స్ 1000లో అలెగ్జాండర్ బుబ్లిక్‌తో కలిసి డబుల్స్ ఆడాడు. బోపన్న సుదీర్ఘకాలం భారత టెన్నిస్‌కు మూలస్తంభంగా నిలిచాడు. గాయాలు బాధించినా.. రెండు మోకాళ్లలోని గుజ్జు (కార్టిలేజ్) అరిగిపోయి ఇబ్బంది పడ్డా.. వరుసగా ఓటములు ఎదురైనా.. అతను ఆగిపోలేదు. 2019లో రోజుకు రెండు లేదా మూడు పెయిన్ కిల్లర్స్ మాత్రలు వేసుకుంటూ బోపన్న ఆట కొనసాగించాడు. ఆట పట్ల అతని అంకితభావానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది? ఈ సమస్య నుంచి బయటపడేందుకు బోపన్నకు యోగా ఉపయోగపడింది. కరోనా సమయంలో 2020లో బోపన్న.. అయ్యంగార్ యోగా చేయడం మొదలెట్టాడు. వారంలో నాలుగు సార్లు 90 నిమిషాల చొప్పున యోగా చేసేవాడు. దీంతో క్రమంగా మోకాలి నొప్పి మాయమైంది. ఎలాంటి మాత్రలు వాడాల్సిన అవసరం లేకపోయింది. అక్కడి నుంచి అతని కెరీర్ మళ్లీ కొత్తగా మొదలైంది. మరింత ఉత్సాహంతో బోపన్న కోర్టులో సాగిపోయాడు.

**43 ఏళ్ల వయసులో**

43 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియన్ ఓపెన్ 2024 డబుల్స్‌లో విజేతగా నిలిచి సంచలనం సృష్టించాడు. దీంతో తొలిసారి గ్రాండ్‌స్లామ్ టైటిల్ అందుకున్నాడు. అతిపెద్ద వయసులో గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గిన టెన్నిస్ ప్లేయర్‌గా, డబుల్స్‌లో నంబర్‌వన్ ర్యాంకర్‌గా ఆటగాడిగా రోహన్ బోపన్న ఘనత సాధించాడు. రెండు సార్లు (2010, 2023) యుఎస్ ఓపెన్‌లోనే రన్నరప్‌గా నిలిచాడు. 2017 ఫ్రెంచ్ ఓపెన్‌లో గాబ్రియల్ డబ్రోస్కీ (కెనడా)తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ దక్కించుకున్నాడు. టూర్ స్థాయి డబుల్స్ టైటిళ్లు 26 నెగ్గాడు. ఏటీపీ మాస్టర్స్ 1000 టైటిళ్లు ఆరు గెలిచాడు. ఇతడి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2019లో అర్జున అవార్డు, 2024లో పద్మ శ్రీ పురస్కారంతో సత్కరించింది.

## ఆసియా కప్ ట్రోఫీ.. భారత్‌కు చేరి తీరుతుంది : బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా



ఆసియా కప్ విషయంలో ఏసీసీ ఛైర్మన్ మోసిన్ నఖ్వీ పట్టువిడవడం లేదు. మరోవైపు భారత క్రికెట్ బోర్డు కూడా ఏమాత్రం ఉపేక్షించడం లేదు. ఇప్పటికే మోసిన్ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. తమకు అప్పగించాలని ఇప్పటికే అవకాశం ఇచ్చినా మోసిన్ నఖ్వీ మాత్రం స్పందించడం లేదు. దీంతో మరోసారి బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఘాటుగా రిప్లయ్ ఇచ్చారు. మోసిన్ చేతులమీదుగా తాము ట్రోఫీని తీసుకొనేది లేదని స్పష్టం చేశారు. నవంబర్ 4వ తేదీలోగా బీసీసీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

"ఆసియా కప్ భారత్‌కు తప్పకుండా వచ్చి చేరుతుంది. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పటికే మేం ఈ విషయాన్ని ఏసీసీ దృష్టికి చాలాసార్లు తీసుకెళ్లాం. కానీ, సరైన స్పందన మాత్రం రావడం లేదు. ఐసీసీ సర్వసభ్య సమావేశం దుబాయ్‌లో 4వ తేదీన మొదలవుతుంది. ఆలోగానే ట్రోఫీ వస్తుందని భావిస్తున్నాం. ఎందుకంటే టీమ్‌ఇండియా కప్ గెలుచుకుంది. ఎప్పుడు అనేది చెప్పలేను కానీ, మోసిన్ చేతులమీదుగా మాత్రం అందుకోనేది లేదు. మా స్టాండ్ చాలా క్లియర్‌గా ఉంది. మా విధానంలో ఎలాంటి మార్పు లేదు. పాకిస్థాన్ మంత్రిగా ఉన్న ఏసీసీ ఛైర్మన్ ట్రోఫీని బహూకరిస్తానంటే మేం అప్పుడూ అంగీకరించలేదు. ఇప్పుడూ అంగీకరించం" అని సైకియా మరోసారి స్పష్టం చేశారు.


శ్రేయస్ పరిస్థితిపై బీసీసీఐ అప్‌డేట్

## రోహిత్ - కోహ్లీ ఎక్కడికీ వెళ్లరు: రిటైర్మెంట్ వార్తలపై అరుణ్ ధుమాల్



తాజాగా ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో భారత్ మాజీ కెప్టెన్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ మెరిశారు. రోహిత్ సెంచరీ, హాఫ్ సెంచరీ చేయగా.. విరాట్ కూడా ఒక అర్ధశతకం నమోదు చేశాడు. మళ్లీ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ వరకూ ఆ ఇద్దరూ అంతర్జాతీయ క్రికెట్ ఆడరు. ఎందుకంటే కేవలం వీరు వన్డేల్లోనే ప్రాతినిధ్యం వహిస్తోన్న సంగతి తెలిసిందే. వచ్చే వన్డే ప్రపంచకప్ వరకూ కెరీర్‌ను కొనసాగించాలనేది వారి అభిమతం కాగా.. అభిమానుల ఆకాంక్ష కూడా ఇదే. కానీ, మేనేజ్‌మెంట్ మాత్రం వారికి అవకాశాలు ఇస్తుందా? అనేది ఇప్పుడందరిలోనూ నెలకొన్న సందేహం. ఈ క్రమంలో ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ దృష్టికి రోహిత్ - విరాట్ భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న వచ్చింది. "చాన్నాళ్లుగా భారత రిజర్వ్ బెంచ్ గురించి మాట్లాడుకుంటూనే ఉన్నాం. ఇప్పుడీ టీమ్‌ఇండియాను చూడండి.. ఓ పద్నాలుగేళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన ప్లేస్ కోసం సిద్ధంగా ఉన్నాడు. ఇలాంటప్పుడు చాలామంది రోహిత్, విరాట్ వెళ్లిపోతారంటూ ఆలోచిస్తూ ఉన్నారు. కానీ, వారెక్కడికీ వెళ్లరు. ఇక్కడే ఉంటారు. ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో రోహిత్ ( ఆటను చూశాం కదా.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తోపాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను సొంతం చేసుకున్నాడు. భారత్‌కు తమ అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించేందుకు ఏమాత్రం వెనుకాడరు. వారి జీవితం భారత క్రికెట్‌కు అందించారు" అని అరుణ్ ధుమాల్ వెల్లడించారు.

## గంభీర్ నిర్ణయాలు అర్థం కావడం లేదు: ఆరోన్ ఫించ్



ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌లో మొదటి మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. ఇక రెండో మ్యాచ్‌లో భారత్‌కు ఓటమి తప్పలేదు. అయితే, ఇక్కడ మేనేజ్‌మెంట్ తీసుకుంటున్న నిర్ణయాలు చర్చకు దారితీశాయి. ఇటు బ్యాటింగ్ ఆర్డర్‌తో పాటు తుది జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం ఇవ్వకపోవడంపై విమర్శలు వచ్చాయి. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాడో అర్థంకావడం లేదని మాజీలు అభిప్రాయపడుతున్నారు. టీమ్‌ఇండియా టాప్ వికెట్ టేకర్ అర్ష్‌దీప్ సింగ్‌ను బెంచ్‌కే పరిమితం చేయడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ వ్యాఖ్యానించాడు.

"అర్ష్‌దీప్ సింగ్ కచ్చితంగా తుది జట్టులో ఉండాలి. కనీసం మూడో టీ20లోకైనా తీసుకోవాలి. మరీ ఎక్కువగా బ్యాటర్లతోనే వెళ్లినా మ్యాచులు గెలవడం కష్టమని తెలుసు. భారత్ కూడా ఇలా అదనంగా బ్యాటర్‌ను తీసుకొని ప్రయోగాలు చేస్తోంది. ఇదంతా వరల్డ్ కప్ కోసమే అయినా.. బౌలింగ్ విభాగం కూడా కీలకమే. మెగా టోర్నీలో గెలవాలంటే కేవలం బ్యాటింగ్‌తోనే అది సాధ్యం కాదు. సరైన కూర్పుతో బరిలోకి దిగాలి. రెండో టీ20లో భారత బౌలర్లు తేలిపోవడానికి కారణం స్కోరు బోర్డుపై తగినన్ని పరుగులు లేవు. ఇంకాస్త అదనంగా ఉండుంటే పరిస్థితి భిన్నంగా ఉండేది" అని ఫించ్ తెలిపాడు. అర్ష్‌దీప్ సింగ్ కాకుండా హర్షిత్ రాణాకు తుది జట్టులో అవకాశం దక్కింది.

**అభిషేక్ సూపర్..**

"అభిషేక్ శర్మ ఇన్నింగ్స్ బాగుంది. ఓ వైపు వికెట్లు పడుతున్నా సరే.. తనదైన శైలిలో దూకుడుగా ఆడుతూనే సంయమనం పాటించాడు. అతడు స్ట్రైకింగ్ వచ్చినప్పుడు ఆసీస్ బౌలర్లకు కష్టంగా మారింది. అయితే, మిచెల్ మార్ష్ మాత్రం అభిషేక్‌ను ఎక్కువ స్ట్రైకింగ్‌కు రాకుండా చేయడంలో సఫలమయ్యాడు. లేకపోతే భారత్ ఇంకొన్ని పరుగులు చేసి ఉండేది. అప్పుడు ఆసీస్‌కు లక్ష్య ఛేదన కాస్త క్లిష్టంగా మారేది" అని ఫించ్ వ్యాఖ్యానించాడు. టీమ్‌ఇండియా రెండో టీ20లో 125 పరుగులకు ఆలౌటైంది. అందులో అభిషేక్ శర్మ 68 పరుగులు చేయగా.. హర్షిత్ రాణా 35 పరుగులు చేశాడు. మరే ఇతర బ్యాటరూ డబుల్ డిజిట్ చేయకపోవడం గమనార్హం. అనంతరం ఆసీస్ టార్గెట్‌ను 13.2 ఓవర్లలో ఛేదించింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. మూడో మ్యాచ్ ఆదివారం హెూబర్ట్ వేదికగా జరగనుంది.

**కుర్చీలాట వద్దు: రమేశ్**

"భారత జట్టు మేనేజ్‌మెంట్ ఇకనైనా కుర్చీలాటను ఆపాలి. బ్యాటింగ్ ఆర్డర్‌లో తరచూ మారుస్తూ ఉండటం సరికాదు. రెండో టీ20లో ఆసీస్‌పై 160 లేదా 170 పరుగులు చేసి ఉంటే విజయం సాధించే అవకాశాలు ఉండేవి. తొలి మ్యాచ్‌లో సూర్యకుమార్ బాగా ఆడలేదా? నాటౌట్‌గా నిలవలేదా? అయినా సరే రెండో మ్యాచ్‌లో అతడి స్థానాన్ని మార్చారు. సంజు శాంసన్‌ను తీసుకొచ్చారు. ఓపెనింగ్ నుంచి ఐదో స్థానం వరకూ ఆడిస్తూనే ఉన్నారు. తిలక్‌వర్మ నాలుగో స్థానంలో ఆడి ఆసియా కప్ ఫైనల్‌ను గెలిపించాడు.

# ఘనంగా డి.వై.ఎఫ్.ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, నవంబర్ 02 (భారత శక్తి) : డి వై ఎఫ్ ఐ హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో *భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని సుందరయ్య పార్క్ వద్ద మాజీ నాయకులు సైదులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో యువత ఎదుర్కొంటున్న సమస్య ల పై డి వై ఎఫ్ ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. విద్యా, ఉపాధి కోసం పోరాడే ఏకైక సంఘం డి వై ఎఫ్ ఐ అని అన్నారు. యువతీ, యువకులు డి.వై.ఎఫ్.ఐ లో చేరాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆశయాలతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఏర్పడి నేటికి 46 సంవత్సరాలు గడుస్తున్నదని, ఎందరో అమరుల త్యాగమే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య పతాకమే నిలువెత్తు గర్వంగా ఎగురుతున్నదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య అని రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్ ఎల్ మూర్తి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్ప ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం అయ్యాయని దుయ్యబట్టారు. అలాగే బీజేపీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని





ఆ విషయమే మర్చిపోయింది అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేస్తానని చెయ్యడం లేదన్నారు. ఇటువంటి ప్రజలను మోసం చేసి, అభివృద్ధి లేని చోట మసిపూసి మారేడుకాయ లాగ అభివృద్ధిని చూపించే ప్రయత్నాన్ని నిశ్శబ్దంగా గమనిస్తున్నారని, ఈ బూర్జువా రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో తప్ప మరో సందర్భంలో ప్రజలను గుర్తించరని, ఇలాంటి వాళ్ళకి ఎన్నికల సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీ.వై.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి జావీద్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రెడ్డి, లెనిన్, జిల్లా నాయకులు రాజయ్య, దేవేందర్, బాను కిరణ్, అర్జున్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు భవిష్యత్తును నిర్ధారించుకోవాలి.. ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు

ఎల్బీనగర్, నవంబర్ 02 (భారత శక్తి): సమాజంలో మెరుగైన భవిష్యత్తు ద్వారా తగిన స్థానాన్ని పొందేందుకు దాని సామర్థ్యాన్ని హైలైట్ చేస్తూ, న్యాయశాస్త్రంలో ప్రొఫెషనల్ కోర్సును అనుసరించడం వలన ఎన్నో ప్రయోజనాలు కలుగుతుతాయని ప్రొఫెసర్, న్యాయ కళాశాల డీన్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. చైతన్యపురి లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా న్యాయ కళాశాలలో శనివారం ఓరియంటేషన్ యాంటీ ర్యాగింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. విద్యార్థులు తమ భవిష్యత్ ప్రయత్నాలలో రాణించడానికి ప్రేరేపించే, ప్రోత్సహించే అంతర్దృష్టితో కూడిన అంశాలపై వివరించారు. లక్ష్యాలను సాధించే దిశగా పనిచేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ర్యాగింగ్ వ్యతిరేకంగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, సరూర్ నగర్ సీఐ సైదిరెడ్డి, ఎస్సై శిరీష, కార్యదర్శి కృష్ణఆదిత్య, జెఎస్, జోనల్ అధికారి, ప్రిన్సిపల్ మానస అధ్యాపకులు పాల్గొన్నారు.



## శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి...!

ఎల్బీనగర్, నవంబర్ 02 (భారత శక్తి): కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని హయత్ నగర్ డివిజన్ కమలానగర్ కాలనీ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు కమలానగర్ కమ్యూనిటీ హాల్ లో భక్తి శ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ వ్రతంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కార్తీక మాసం భక్తి, ఆచరణ, సేవలకు ప్రతీక. ఈ పవిత్ర మాసంలో ప్రతి ఒక్కరూ ధార్మిక కార్యక్రమాలలో పాల్గొని సమాజంలో ఆధ్యాత్మికతను విస్తరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు, బీజేపీ నాయకులు,భక్తజనులు పాల్గొన్నారు.

ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఈ నెల 5 న జరగనున్న కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు హాజరు కావాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఈవో లావణ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధుసాగర్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్, నవంబర్ 02 (భారత శక్తి ):



## ప్రభుత్వ భూమి కబ్జా...
# ఐదంతస్తుల భవనం కూల్చివేసిన హైడ్రా

హైదరాబాద్, నవంబర్, 02 (భారత శక్తి ): మియాపూర్ లోని అక్రమ కట్టడంపై హైడ్రా చర్యలు తీసుకుంది. ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని కూల్చేసిన హైడ్రా.. అమీన్పూర్ లోని 337 338 సర్వే నెంబర్లలో హుడా అనుమతి పొందిన లేఔట్ ఉంది. అందులో 400 గజాల 126వ నెంబర్ ప్లాట్ ను భాను కన్స్ట్రక్షన్స్ కొనుగోలు చేసింది. దాని వెనుక మియాపూర్ పరిధిలోని సర్వే నెంబర్ 101 లో ప్రభుత్వ భూములు ఉన్నాయి. భాను కన్స్ట్రక్షన్ యాజమానులు కూడా లేఔట్ లోని ప్లాట్ ను మియాపూర్ సర్వే నెంబర్ 101 లోని 473 గజాల భూమిని కలిపి ప్రహరీ గోడ నిర్మించారు. 2014లోనే ఎల్ఆర్ఎస్ పూర్తయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, నకిలీ డీడీలు తయారుచేసి అమీన్పూర్ మున్సిపాలిటీ నుంచి నిర్మాణ అనుమతులు తీసుకున్నారు.




అక్రమంగా ఐజంతస్తుల ఐదంతస్తుల భవనాన్ని నిర్మించడంతో స్థానికుల నుంచి మున్సిపాలిటీకి ఫిర్యాదులు అందాయి. అమీన్పూర్ మున్సిపాలిటీ అధికారులు వెంటనే అనుమతులు రద్దు చేశారు. హెచ్ఎండి కూడా నోటీసులు ఇచ్చింది. స్థానికులు పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు చేశారు. అయినా నిర్మాణ పనులు ఆపలేదు. త్వరలో గృహప్రవేశం చేసే సందర్భంలో హెచ్ఎండిఏ, మున్సిపాలిటీల ఫిర్యాదులతో హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ అక్రమ నిర్మాణంపై దృష్టి సారించి, సర్వే చేపట్టగా సర్కార్ భూములలోకి అపార్ట్మెంట్ భవనం చొచ్చుకొచ్చినట్లు తేలింది. హైడ్రా అధికారులు హైడ్రాలిక్ కాంక్రీట్ క్రషర్ పరికరంతో భారీ యంత్రం సహాయంతో ప్రభుత్వ భూమిలో నిర్మించిన 10, 3 డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లు, 5 రెండు పడకల గదుల ఫ్లాట్లను నేలమట్టం చేశారు.

* నడీ చౌరస్తాపై విద్యార్థినులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం
* విద్యార్థినిపై చేయి చేసుకున్న మహిళా కానిస్టేబుల్
* మహిళా కానిస్టేబుల్ జుట్టు పట్టి ఈడ్చి కొట్టిన విద్యార్థినిలు
* విద్యార్థినీలను బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి పోలీస్ స్టేషన్ కు తరలింపు

# షాద్ నగర్ లో ఉద్రిక్తత




షాద్ నగర్, నవంబర్ 02 (భారత శక్తి): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులో నిర్వహిస్తున్న నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినిల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. ఓ భవనంలో కొనసాగుతున్న ఈ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ప్రిన్సిపల్ అక్రమాలు వేధింపులపై గళం ఎత్తి మెరుపు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆదివారం కావడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున కళాశాల భవనం నుండి రోడ్లపైకి వచ్చారు. అయితే ఈ క్రమంలో పట్టణ చౌరస్తాకు చేరుకున్న విద్యార్థినిలు ధర్నా చేస్తున్న సమయంలో పోలీసులు ఆందోళన విరమింప చేయడానికి బలవంతంగా విద్యార్థినిలను అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో విద్యార్థినిలతో ఓ మహిళా కానిస్టేబుల్ వాగ్వివాదానికి దిగారు. ఇంతలో ఓ విద్యార్థినిపై చేయి చేసుకోవడం చూసి మిగతా విద్యార్థులు ఆగ్రహానికి గురై తమనే కొడతారా అంటూ మహిళా కానిస్టేబుల్ జుట్టు పట్టుకొని ఈడ్చుకుని చితకబాదారు. ఈ ఘటనకు అందరూ ఆశ్చర్యపోయారు. న్యాయం చేయమని రోడ్డుపైకి వస్తే మమ్మల్ని కొడతారా అంటూ విద్యార్థులు నిలదీశారు. ఒక్కరిపై చేయి చేసుకున్నా ఎవరిని విడిచిపెట్టబోమని విద్యార్థినిలు తీవ్రంగా పోలీసులను హెచ్చరించారు. ఈ క్రమంలో పోలీసులు విద్యార్థినిలను బలవంతంగా పోలీసు వాహనంలోకి ఎక్కించుకొని వెళ్లిపోయారు. మహిళా పోలీస్ సిబ్బంది సరిగ్గా లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదురయ్యాయి..

# సచిన్ వినయం, మానవత్వం ప్రత్యక్షంగా చూశా

**: మంత్రి నారా లోకేశ్**

అమరావతి, నవంబర్ 02 (భారత శక్తి) : క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ కుటుంబ సభ్యులు కలిశారు. తన జీవితంలో ఇది ఒక 'ఫ్యాన్ బాయ్ మోమెంట్' అంటూ లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. సచిన్ వినయం, మానవత్వం గురించి విన్నవన్నీ నిజమేనని, వాటిని ప్రత్యక్షంగా చూడటం గర్వకారణమని పేర్కొన్నారు. తరతరాల క్రికెటర్లకు ప్రేరణగా నిలిచిన సచిన్, కేవలం క్రికెట్ దేవుడిగానే కాకుండా మానవత్వానికి ప్రతీక అని కొనియడారు. అనంతరం ఐసీసీ ఛైర్మన్ జైషా ఫ్యామిలీతోనూ లోకేశ్ కుటుంబం భేటీ అయింది. క్రికెట్, యువత భాగస్వామ్యం, భారత క్రీడా భవిష్యత్తుపై చర్చలు జరిగాయన్నారు.





# మైక్రోసాఫ్ట్‌లో కొత్త ఉద్యోగాలు... సత్య నాదెళ్ల కీలక ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 02 (భారత శక్తి): గతేడాది వేలాది ఉద్యోగాల కోతలు చేపట్టిన టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఇప్పుడు మళ్లీ నియామకాలకు సిద్ధమవుతోంది. అయితే ఈసారి నియామక ప్రక్రియలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నైపుణ్యాలు ఉన్నవారికే పెద్దపీట వేయనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఇన్వెస్టర్ బ్రాడ్ గెర్స్ట్‌నర్‌తో జరిగిన బీజీ2 పాడ్‌కాస్ట్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఈ విషయాలను వెల్లడించారు. భవిష్యత్తులో తమ ఉద్యోగుల సంఖ్యను పెంచుతామని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ నియామకాలు 'స్మార్టర్, మోర్ లెవరేజ్' పద్ధతిలో ఉంటాయని, ఏఐ సాంకేతికతే దీనికి చోదకశక్తిగా నిలుస్తుందని తెలిపారు. 2025 జూన్ చివరి నాటికి మైక్రోసాఫ్ట్‌లో సుమారు 2.28 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. గతంలో దాదాపు 15,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించినప్పటికీ, ఉద్యోగుల సంఖ్య దాదాపు స్థిరంగా ఉంది. దీనికి భిన్నంగా, ఏఐ బూమ్ రాకముందు 2022లో కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 22 శాతం పెంచుకుంది. మైక్రోసాఫ్ట్ తన దృష్టిని ఏఐ మౌలిక సదుపాయాలు, భాగస్వామ్యాలు, మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్ వంటి టూల్స్‌పై పెట్టుబడులు పెట్టడం వల్లే నియామకాల వేగం తగ్గింది. ఇకపై భారీగా నియామకాలు చేపట్టే దశ ముగిసిందని, 'టార్గెటెడ్ స్కేలింగ్' దశ ప్రారంభమైందని నాదెళ్ల వివరించారు. ఏఐ సహాయంతో చిన్న బృందాలు కూడా అద్భుతమైన ఫలితాలు సాధించగలవని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యోగులు చేసే ప్రతీ పనిలో ఏఐ వినియోగం తప్పనిసరి అని, ఇది ఒక 'అన్‌లెర్నింగ్, లెర్నింగ్' ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. డిమాండ్‌కు తగినట్లు నియామకాలు చేపట్టలేని పరిస్థితుల్లో, తమ కంపెనీ ఫైబర్ నెట్‌వర్క్ కార్యకలాపాలను నిర్వహించడానికి ఎగ్జిక్యూటివ్ ఏఐ ఏజెంట్లను ఎలా ఉపయోగించారో ఆయన ఉదాహరణగా చెప్పారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది కూడా మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగులలో 4 శాతం, అంటే సుమారు 9,000 మందిని తొలగించిందని పలు నివేదికలు వచ్చాయి. ఈ కోతలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగంపై తీవ్ర ప్రభావం చూపాయి. వ్యూహాత్మక వృద్ధి రంగాలపై దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్‌బాక్స్ హెడ్ ఫిల్ స్పెన్సర్ తెలిపారు.

## మెక్సికో సూపర్ మార్కెట్లో పేలుడు.. 23 మంది మృతి

మెక్సికో, నవంబర్ 02: మెక్సికోలోని హెర్మోసిల్లో సిటీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. స్థానిక సూపర్ మార్కెట్లో శనివారం బాంబు పేలింది. దీంతో సూపర్ మార్కెట్ భవనంలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ దుర్ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక అధికారులు తెలిపారు. మృతుల్లో ఎనిమిది మంది మైనర్లు, ఇద్దరు గర్భిణీలు సహా పలువురు వృద్ధులు ఉన్నట్లు పేర్కొన్నారు. మరో పన్నెండు మందికి తీవ్ర గాయాలయ్యాయని వివరించారు. సూపర్ మార్కెట్లో ఎగిసిపడ్డ మంటలు విస్తరించడంతో బిల్డింగ్ ముందున్న పార్కింగ్ ప్లేస్ లోని ఓ కారు దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై సోనోరా రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో డురాజో స్పందించారు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ వీడియోలో మాట్లాడుతూ.. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రమాద ఘటన తనను కలచివేసిందని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆమె తన సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం... సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్

ఢిల్లీ, నవంబర్ 02 (భారత శక్తి): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం CMS03ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ LVM3M5 ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. నిర్ణీత సమయానికి నింగిలోకి దూసుకెళ్లిన LVM3M5 రాకెట్, CMS03 ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం రాకెట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ ప్రయోగం సంపూర్ణ విజయం సాధించిందని, ఇంజెక్షన్ ప్రక్రియ కచ్చితంగా జరిగిందని వారు తెలిపారు. GSAT 7Rగా కూడా పిలిచే ఈ CMS03 ఉపగ్రహం, భారత నావికాదళానికి ఇప్పటివరకు ఉన్నవాటిలో అత్యంత ఆధునికమైనది. ఇది నేవీ యొక్క అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థను, సముద్ర జలాలపై నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయనుంది. నావికాదళం కార్యాచరణ అవసరాలకు తగినట్లుగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అనేక అత్యాధునిక భాగాలను ఇందులో అమర్చారు. సుమారు 4,400 కిలోల బరువున్న ఈ శాటిలైట్, భారతదేశం ప్రయోగించిన కమ్యూనికేషన్ ఉపగ్రహాలలో అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో దేశ రక్షణ వ్యవస్థలో మరో కీలక ముందడుగు పడినట్లయింది.

## దమ్ముంటే ఆ పథకం ఆపండి... సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్

హైదరాబాద్, నవంబర్ 02 (భారత శక్తి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగం. ఈ పథకంలో కేంద్రం కిలో బియ్యానికి రూ.42 భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి, పథకాన్ని ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే" అని స్పష్టం చేశారు. ఓటు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరించడంపై ఇప్పటికే బీజేపీ తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మజ్లిస్ ఓట్లను దక్కించుకోవడానికే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం సొంతంగా అమలు చేస్తున్న ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలను బెదిరించేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో ఉప ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది.

## ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ.. ఎర్రన్నాయుడికి సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి, నవంబర్ 02 (భారత శక్తి): దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. ఎర్రనాయుడు వర్ధంతి సందర్భంగా చంద్రబాబు దివంగత నేతను గుర్తుచేసుకున్నారు. ఎర్రన్నాయుడు ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ అని, ఉన్నత విలువలకు ప్రతిరూపమని కొనియాడారు. రాష్ట్రంతో పాటు జాతీయ రాజకీయాల్లోనూ ఎర్రన్నాయుడు తనదైన ముద్ర వేశారని చంద్రబాబు చెప్పారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా నిలిచారని గుర్తుచేశారు. మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. ఎర్రన్నాయుడు తన చివరి శ్వాస వరకూ బడుగుల అభివృద్ధి కోసమే పాటుపడ్డారని అన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి పథంలో నడపడానికి ఆయన ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఎర్రన్నాయుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## పదో తరగతి, ఐటీఐ అర్హతతో కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఉద్యోగాలు

హైదరాబాద్, నవంబర్ 02 (భారత శక్తి): రక్షణ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ (మెదక్) నియామక ప్రకటనను విడుదల చేసింది. సంస్థలోని జూనియర్ టెక్నీషియన్, డిప్లొమా టెక్నీషియన్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ నెల 1 నుంచే దరఖాస్తు గడువు ప్రారంభం కాగా.. 21వ తేదీతో గడువు ముగుస్తుందని ప్రకటించింది. కాంట్రాక్ట్ బేసిస్ పై మొత్తం 34 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపింది. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ది డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్), ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్, ఎద్దుమైలారం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 502205 చిరునామాకు పంపించాలని సూచించింది. రాత పరీక్ష లేకుండా ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని పేర్కొంది. పూర్తి వివరాలను ddpdoo.gov.in వెబ్ సైట్ లో చూడాలని ప్రకటనలో తెలిపింది.

* పోస్టులు: డిప్లొమా టెక్నీషియన్ (సీఎన్సీ ఆపరేటర్) 10, జూనియర్ టెక్నీషియన్ (మిల్రైట్) 05, జూనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్ ఎలక్ట్రిక్) 05, జూనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్ జనరల్) 03, జూనియర్ టెక్నీషియన్ (మిల్లర్) 01, జూనియర్ టెక్నీషియన్ (ఎగ్జామినర్ ఇంజినీరింగ్) 09, జూనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్ జనరల్) 01.
* అర్హతలు: గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదో తరగతిలో ఉత్తీర్ణత, సంబంధిత విభాగంలో ఐటీఐ పాస్ అయి ఉండాలి. అభ్యర్థులకు పని అనుభవం తప్పనిసరి.
* వయోపరిమితి: 18 నుంచి 30 సంవత్సరాలు (రిజర్వేషన్ ప్రకారం సడలింపు ఉంటుంది).

## కోకాపేటలో మున్నూరుకాపు భవననిర్మాణం పూర్తి చేస్తాం: మంత్రి పొన్నం




హైదరాబాద్, నవంబర్ 02 (భారత శక్తి): కుల గణన నిర్వహించి దేశానికి తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టపరంగా ముందుకు వెళ్తున్నామన్నారు. బలహీనవర్గాలన్నీ ఐక్యంగా పోరాడి దీనిని సాధించుకోవాలన్నారు. మూసాపేటలోని మెజెస్టిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు కాపు, మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారంతా ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కోకాపేటలో మున్నూరు కాపు భవననిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా పొన్నం హామీ ఇచ్చారు.

*** ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని నియమించాలి**

మరోవైపు యూసుఫ్‌గూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ ఇన్‌ఛార్జి, ముఖ్య నేతలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమయ్యారు. ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. యూసుఫ్‌గూడా డివిజన్‌లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని, ఇంటింటికీ ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని ఏర్పాటు చేసి..వాళ్లంతా ఓటు వేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

## రేపటి నుంచి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ఎయిర్‌బోర్న్ సర్వే



హైదరాబాద్, నవంబర్ 02 (భారత శక్తి): శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనులు తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతోంది. సోమవారం నుంచి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ఎయిర్ బోర్న్ సర్వే ప్రారంభించనున్నట్టు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఎన్జీఆర్ఐ ఆధ్వర్యంలో హెలికాప్టర్ ద్వారా..సొరంగం తవ్వాల్సిన మిగిలిన 9 కిలోమీటర్ల మేర సర్వే చేపట్టనున్నారు. ఎయిర్ బోర్న్ సర్వేతో భూగర్భంలో పరిస్థితిని అద్యయనం చేయనున్నట్టు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సర్వేను పర్యవేక్షించనున్నారు.

**భూపొరల అధ్యయనం**


ఇన్‌లెట్ 14వ కి.మీ. వద్ద షియర్ జోన్ (లూస్ సాయిల్) వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ప్రమాదకర జోన్లు సొరంగం తవ్వే ప్రాంతంలో ఇంకా ఎక్కడైనా ఉన్నాయా? ఇతర భూభౌతిక పరిస్థితులు ఎలా ఉన్నాయి? నీటి ప్రవాహాలు, ఇతర భూ పొరలు ఎలా ఉన్నాయో? అధ్యయనం చేయనున్నారు. సర్వే కోసం కెనడాకు చెందిన అత్యాధునిక ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పరికరాలను వినియోగించనున్నారు. ఎన్‌జీఆర్ఐ నిపుణులు ప్రకాష్ కుమార్, హెచ్‌వీఎస్ సత్యనారాయణ పర్యవేక్షణలో పరీక్షలు చేయనున్నట్లు సమాచారం. ఎస్ఎల్‌బీసీ సొరంగం మొత్తం 43.931 కి.మీ. కాగా ఇన్‌లెట్ వైపు 13.936 కి.మీ. పూర్తయ్యింది. ఔట్‌లెట్ వైపు 20.435 కి.మీ. తవ్వారు. ఇంకా 9.533 కి.మీ. పూర్తిచేయాల్సి ఉంది. మొత్తం టన్నెల్ మార్గాన్ని సర్వే చేయనున్నారు. ఆ తర్వాతే పనులు చేపట్టడంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## దమ్ముంటే.. సన్నబియ్యం పథకం ఆపి చూడండి

**: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, నవంబర్ 02 (భారత శక్తి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాజపాను విమర్శించి మజ్లిస్ ఓట్లు పొందాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వెయ్యకపోతే సన్నబియ్యం రద్దవుతాయని ప్రజలను సీఎం బెదిరిస్తున్నారని విమర్శించారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి బెదిరింపు రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకాన్ని కేంద్రం అమలు చేస్తోందని, రాష్ట్రం వాటా కిలోకు కేవలం రూ.15 మాత్రమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఒకే ఒక్క పథకం 'ఉచిత బస్సు' మాత్రమేనని చెప్పారు. ''సన్న బియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. సీఎంకు దమ్ముంటే బియ్యం పథకం ఆపిచూడండి. బియ్యంపై కేజీకి కేంద్రం రూ.42 ఇస్తోంది. రాష్ట్రం వాటా రూ.15 మాత్రమే. సన్న బియ్యం పథకం ఎవరిదో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి. దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పథకం అమలు చేస్తున్నాం. సీఎం వ్యాఖ్యలపై భాజపా తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఓటు వెయ్యకపోతే పథకం ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళికి వ్యతిరేకం'' అని కిషన్‌రెడ్డి అన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణారావుకు అరికెపూడి గాంధీ బహిరంగ సవాల్



హైదరాబాద్, నవంబర్ 02 (భారత శక్తి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. పరస్పర విమర్శలకు దిగడంతో రాజకీయ వేడి రాజుకుంది. ఈ క్రమంలోనే కృష్ణారావుకు, అరికెపూడి గాంధీ బహిరంగ సవాల్ విసిరారు. ఇద్దరి ఆస్తులపై విచారణకు సిద్ధమా? అని నిలదీశారు. తాను రాజకీయాల్లోకి వచ్చాక భూమి కొనుగోలు చేయలేదని స్పష్టం చేశారు. '' 2008లో నా భూమి ఎస్ఎఫ్‌సీ భూముల్లో ఉందని ఆరోపణలు వచ్చాయి. నా భూమికి ఎస్ఎఫ్‌సీ భూమికి సంబంధం లేదని ఆ తర్వాత హైకోర్టు స్పష్టం చేసింది. ఎమ్మెల్యే కృష్ణారావు ఆరోపణల్లో వాస్తవం లేదు. ఈ విషయంలో ఆయనతో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నా. కృష్ణారావు అక్రమాలు త్వరలోనే బయటపెడతాను'' అని అరికెపూడి గాంధీ అన్నారు.

# హైడ్రా తన లక్ష్యాన్ని చేరుకుందా..?

హైడ్రా ఏర్పాటు కాగానే, తెలంగాణ ప్రజానీకంలో ఒకరకమైన ఆనందంతో కూడిన ఆలోచనలు పురుడుపోసుకున్నాయి.. ప్రభుత్వ భూములను, ఆక్రమిత చెరువులను, కుంటలను, మూసీని రక్షించేందుకు నడుం కట్టడంతో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి.. రంగనాథ్ కమిషనర్ గా తనదైన శైలిలో దూసుకుని పోతుండటంతో దురాక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి.. ఆక్రమణదారులు ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని రంగనాథ్ ప్రకటించడంతో అందరిలోనూ ఆందోళన కలిగింది.. ప్రజల్లో ఒక ఉత్కంఠ చెలరేగింది.. మొదట్లో నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత, మరో రెండు మూడు అక్రమ కట్టడాలను కూల్చివేయడం.. చెరువుల ఆక్రమణలను తొలగించడం చేయడంతో హైడ్రాపై అందరికీ నమ్మకం పెరిగింది.. ఎప్పుడైతే మూసీ పరివాహక ప్రాంతాలలోని నిరుపేదల నివాసాలను తొలగించిందో.. అప్పుడే విపక్షాలు విమర్శలు కురిపించడం మొదలు పెట్టాయి.. అదే సమయంలో పెద్ద పెద్ద రియల్టర్ల పై శీతకన్ను వేయడంతో ఈ విమర్శలు మరింతగా ఉదృతం అయ్యాయి.. హైడ్రా కేవలం సామాన్యులనే టార్గెట్ చేస్తోందని, బడాబాబుల జోలికి వెళ్లలేకపోతోందని పలువురు విమర్శకులు కూడా బహిరంగంగానే దాడులు ప్రారంభించారు.. దీంతో చెరువుల పరిరక్షణ అంటూ హైడ్రా కొత్తరాగం అందుకోవడం కూడా జరిగింది.. కొందరి దగ్గర లంచాల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారని కూడా విమర్శలు వచ్చాయి.. ఈ క్రమంలో హై కోర్టు కూడా హైడ్రా మీద అక్షింతలు వేయడం కలకలం రేపింది.. దీనిపై హైడ్రా రంగనాథ్ వివరణ కూడా ఇచ్చుకోవాల్సి వచ్చింది..

- కేవలం చిన్నస్థాయి వారిపైనే ప్రతాపం చూపిస్తోంది
- వాసవి, వరిటెక్స్ లాంటి బడా సంస్థల వైపు ఎందుకు చూడలేకపోతోంది?
- పేదల ఇండ్లను కూల్చివేసి ఏమి సాధించింది?
- మూసీ ప్రక్షాళన అంటూ ఇప్పటివరకు ఏమి చేసింది?
- చెరువులను, కుంటలను రక్షిస్తామంటూ మరో ఎత్తుగడ
- కొన్ని ఆక్రమణలను వెలికితీసి సంచలనం సృష్టించింది
- ప్రభుత్వ ఆస్థులను కొంతమేర కాపాడగలిగింది.!
- చెరువుల పరిరక్షణలో విజయం సాధించిందా !
- హైడ్రా చరిత్రలో బతుకమ్మ కుంటను బాగుచేయడం మరో విజయం
- కొన్ని తప్పిదాలతో హైకోర్టు అక్షింతలు వేయడం మైనస్
- అసలు హైడ్రా ఏర్పాటుపై ముఖ్యమంత్రి ఉద్దేశ్యం ఏమిటి?

(స్పెషల్ కరస్పాండెంట్)

**హైదరాబాద్, నవంబర్ 02 (భారత శక్తి) :**

తెలంగాణ ప్రభుత్వం 2024 ఏప్రిల్ / జూలై మధ్యలో, అంటే సుమారుగా జూలై 19, 2024 తేదీన హైడ్రాని ప్రధాన నగర ప్రాంతాల్లో ముఖ్యంగా జీ.హెచ్.ఎం.సి. పరిధిలో "ప్రభుత్వ ఆస్తుల రక్షణ", దురాక్రమణలను తొలగించడం అనే లక్ష్యంతో ఏర్పాటు అయ్యింది..

ఇందులో భాగంగా ప్రభుత్వ భూములు, సరైన ట్యాంక్ స్థాయి చుట్టూ బఫర్ జోన్‌లు, వలయ రహదారులు, సరైన మానిటరింగ్, ఆస్తుల, పవిత్ర జల రక్షణ వంటి అంశాలు ఉన్నాయి. కాగా ఈ ఏజెన్సీకి వివిధ చట్టాలు, నిబంధనలు ఆధారంగా కమిషన్ ఇవ్వబడింది.. ఉదాహరణకు.. తెలంగాణ వాటర్ ల్యాండ్ అండ్ ట్రెస్ యాక్ట్ 2002, తెలంగాణ ఇరిగేషన్ యాక్ట్ 1357 అంటే ఫసలీ, ది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ 1955 ఇలా ఈ యాక్ట్ లను కనెక్ట్ చేసింది ప్రభుత్వం..

*** హైడ్రా ఎలా పనిచేస్తోంది..? హైడ్రా విధులు ఏమిటి..? అమలు ఎలా జరుగుతోంది..? :**

సంస్థ ముఖ్యంగా ప్రభుత్వ భూములపై ఎన్‌క్రోచ్‌మెంట్లు తొలగించడం.. లేక్ బఫర్ జోన్ లు, ఎఫ్.టి.ఎల్. ప్రాంతాల్లో నియంత్రణ... వినియోగదారుల హక్కులను మినహాయించి కాకుండా కొనుగోలు దారులు / భూమి దారులకు ముందుగా నోటీసులు ఇవ్వడం వంటి విధులు నిర్వహిస్తుంది. ఉదాహరణకి: "ఫుల్ ట్యాంక్ లెవెల్" వద్ద నిర్మాణాలు జరిగితే/ అనధికార నియామకాలు ఉంటే హైడ్రా చర్యలు తీసుకుంటోంది.

అలాగే, సంస్థ ప్రజల ఫిర్యాదుల్ని ప్రక్రియగా స్వీకరిస్తుండటం, ఓపెన్ బ్యఫ్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా పనిచేయటం వంటి అంశాలు ముందుకు వస్తున్నాయి. ఉదాహరణగా హైడ్రా ప్రాజవాణి అనే ఫిర్యాదు ప్లేటు ఫార్మ్ ని అభివృద్ధి చేసింది.. ఇక హైడ్రా కమిషనర్‌గా ఏవీ రంగనాథ్ పనితీరు కనిపిస్తోంది.. ఆయన పని విధానంలో కొన్ని ప్రధాన అంశాలు చూస్తే.. భారీ ఎన్‌క్రోచ్‌లపై చర్యలు తీసుకోవడం, బఫర్/ఎఫ్.టి.ఎల్. ప్రాంతాలపై ఫోకస్, మానిటరింగ్ సామర్థ్యాన్ని పెంచడం. దాదాపు హైడ్రా 923 ఎకరాల భూమిని రీక్లెయిం చేసిందని ఆయన ప్రకటించారు. కానీ ఆయన పనిచేస్తున్న తీరు, ప్రక్రియల / పబ్లిక్ ప్రతిస్పందనలు కూడా విమర్శలకు గురవుతున్నాయి.




*** ప్రధాన విమర్శలు :**

మొదటిగా, ఓ రాజకీయంగా వాడటం అనే విమర్శలు వస్తున్నాయి. ఉదాహరణకి, మాజీ ఆర్థిక శాఖ మంత్రి టి. హరీష్ రావ్ హైడ్రాని "రాజకీయ ప్రత్యర్థులపై ఈజ్‌గా ఉపయోగిస్తున్నది" అని ఆరోపించారు. మరో విమర్శ ఏమిటంటే అనధికార నిర్మాణాలపై ఆత్రుతతో చర్యలు తీసుకోవడం, నోటీసులు ఇవ్వకుండా లేదా తగిన విధంగా ప్రక్రియలు పాటించకుండా నడువకుండానే డీమోలిషన్‌లు జరిగాయని బాధితులు అంటున్నారు. అలాగే, ప్రజలకు "భయం కలిగించే విధంగా" చర్యలు తీసుకోవడం లాంటి విమర్శలు ఉన్నవి. ఓ విధంగా మంగళవారం లేక ఆదివారం వంటి సెలవుదినాల్లో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా నిర్వహించిన డీమోలిషన్‌కు జాగ్రత్తగా ఉండకపోవడం లాంటి చర్యలు జరిగాయన్నది విపక్షాల ఆరోపణ..

2024 సెప్టెంబర్ 30 తేదీన హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను అమీన్ పూర్ డీమోలిషన్ విషయంలో ఎందుకు త్వరగా, సెలవుదినాల్లో నిర్వహించారు అని గట్టి ప్రశ్నలు వేశారు విశ్లేషకులు.. ప్రజల్ని భయపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారా అని హై కోర్టు ప్రశ్నించింది..

"మీరు చర్మినార్‌ను కూడా ధ్వంసం చేస్తారా..? అని ప్రశ్నించడం అప్పట్లో సంచలం సృష్టించింది.. ఇది హైడ్రా చర్యలు నియంత్రిత విధంగా ఉండాలి అని కోర్టు సూచించింది.. అయితే ఇంకో సారి హైడ్రా చేసిన చర్యలు న్యాయపరంగా చెల్లుబాటుగా ఉందని హై కోర్టు ఒక తీర్పులో పేర్కొంది. అదేవిధంగా హై కోర్టు మరిన్ని సూచనలు చేసింది.. హైడ్రా చర్యలకు ముందుగా నోటీసులు ఇవ్వాలి, పరిశీలనలు జరగాలి, కారణాల విశ్లేషణ ఉండాలి" అని చెప్పింది..

*** ముఖ్యాంశంగా తెలుసుకోవాల్సిన విషయాలు :**

హైడ్రా కి మంచి ఉద్దేశ్యం ఉంది.. ప్రభుత్వ ఆస్తుల రక్షణ, ఎన్‌క్రోచ్‌లపై చర్యలు, నీటి వాహకాలు/ లేక్‌ల రక్షణ.. కానీ దానికంటే ముందు.. నోటీసులు, సమయం, పరిశీలన, సమతుల్య చికిత్స వంటి అంశాలు తప్పక ఉండాలి. హై కోర్టు సూచనలు ఊహించని విధంగా ఉండే చర్యలను ఆపాలి అన్నది స్పష్టం చేసింది. ఉద్దేశ్యాలు సరైనవి అయినా, అవి అమలులో న్యాయబద్ధంగా, పారదర్శకంగా ఉండకపోతే విమర్శలు వస్తాయి. మీరు భూమి కొనుగోలు చేశారని, ఇప్పటికే ఉన్న నిర్మాణాల గురించి హక్కు ఉందని భావిస్తున్నట్లయితే, హైడ్రా చర్యలకు ముందుగా ఇన్స్పెక్ట్ చేయించుకోవడం, నోటీసులు జరిపిందా అనే విషయాన్ని చూసుకోవడం మంచిది.

*** ప్రస్తుత వ్యవహారాలు :**

హైడ్రా ఇటీవల సుమారు 923 ఎకరుల ప్రభుత్వ భూమిని రీక్లెయిం చేసిందని చెప్పారు. హై కోర్టు ఇటీవల హైడ్రా తో బత్తుకమ్మంకుంట తాజా వివాదంలో కూడా ఉత్తర్వులు జారీ చేసింది..


ఏది ఏమైనా హైడ్రా ఏర్పాటు మంచిదే అయినా విమర్శలకు తావు లేకుండా.. చిన్నా పెద్దా తేడా లేకుండా తన పని చేసుకుని పోవాలని, లేకపోతే హైడ్రా ఉనికి కనుమరుగైపోతుందని "ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " హెచ్చరిస్తోంది..

---

# విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తున్న కర్కశ ప్రిన్సిపాల్

- నల్లగొండ జిల్లా నార్కట్ పల్లెలో వెలుగు చూసిన దారుణం..
- మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో కీచక ప్రిన్సిపాల్
- పసి చేతులకు పాశవికంగా పనులు అప్పగిస్తున్న దుర్మార్గం
- చదువును చట్టబండలు చేస్తూ ఇతర ఉద్యోగుల పనులను కూడా చేయిస్తున్న వైనం
- సదరు ప్రిన్సిపాల్ ను విచారించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి
- నల్గొండ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు..

***వారు నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి గురుకుల పాఠశాలలో చేరారు.. వారికి విద్యాబుద్ధులు నేర్పించవలసిన ప్రిన్సిపాల్ ఒక తల్లిలా కాకుండా రాక్షసురాలిగా మారిపోయారు.. ఆ పసి బిడ్డల చేత బరువైన పనులను చేయిస్తూ.. వారికి చదువు అబ్బకుండా.. ఇతరత్రా ఉద్యోగులు చేయాల్సిన పనులను సైతం వారితో చేయిస్తున్నారు.. వారి స్వేచ్ఛను కూడా హరిస్తున్నారు.. కన్న తల్లిలా కాపాడాల్సిన ఆవిడ వారిని కాలరాస్తూ ఉండడం అందరినీ కలచి వేస్తోంది.. ఈ దారుణ సంఘటన నల్గొండ జిల్లా, నార్కట్ పల్లి, మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో చోటు చేసుకుంది.. తల్లి తండ్రి గురువు దైవం అంటారు.. తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువుకు ఉంటుంది.. అంటే దైవం కంటే గొప్పవారు గురువు.. అలాంటి గురువు గతి తప్పితే సమాజం ఏమవుతుంది..? పసి మొగ్గల భవిష్యత్తు ఏమవుతుంది..?***



పిల్లలని క్లాస్ కి పంపకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతిరోజు D E O (డేటా ఎంట్రీ ఆపరేటర్) చేయవలిసిన పని పిల్లతో డైలీ ఇష్యూ మరియు స్టాక్ ఎంట్రీ ఆన్లైన్ లో చేపించడం జరుగుతుంది

"చిట్టి చేతులు టీచర్ల రాయాల్సిన రాతలు"
ఒకవైపు హోంవర్క్, మరోవైపు టీచర్స్ అటెండన్స్ రిజిస్టర్స్, క్లాస్ రిజిస్టర్స్, మార్క్ లిస్ట్ , ఇతర రికార్డులన్నీ రాస్తూ తీవ్ర ఒత్తిడిలో !.నార్కట్పల్లి mj pగురుకుల పాఠశాల విద్యార్థులు



హైదరాబాద్, నవంబర్ 02 : అణగారిన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తూ, విద్యార్థుల స్వేచ్ఛను హరిస్తున్న సదరు ప్రిన్సిపాల్ పై సర్వీస్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ... నల్లగొండ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ, చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు. అయితే ఇదే విషయంలో అదే శాఖ రీజినల్ కోఆర్డినేటర్ తో కాకుండా నేరుగా లేదా ఇతర అధికారులతో దర్యాప్తు చేయించాలని తన ఫిర్యాదులో అభ్యర్థించారు..

*** చెన్నోజు శ్రీనివాసులు తన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను ఒకసారి చూద్దాం..**

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ చిన్నారులతో నడ్డి విరిగేలా మోయలేని మోత బరువులతో బియ్యం, సరుకులు, కూరగాయ మూటలు మోయిస్తున్నారు.

విద్యార్థులతో తరగతులు మాన్పించి కంప్యూటర్ డేటా ఎంట్రీ, డైలీ ఇష్యూ పనులు, అటెండెన్స్ రిజిస్టర్స్, క్లాస్ రిజిస్టర్స్, మార్కుల లిస్టులు ఇతర రికార్డులన్నీ రాయిస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు.

తరగతుల వారిగా కనీస విద్యా సామర్థ్యాలు అందించకుండా అణగారిన బిడ్డల భవిష్యత్తు అంధకారం చేస్తున్నారు. అవుట్ సోర్సింగ్, నాన్ టీచింగ్, గెస్ట్ టీచింగ్ సిబ్బంది, వంట మనుషులపై కూడా తన జులుం ప్రదర్శిస్తున్నాడు..డ్యూటీ నుండి తీసేస్తానని భయభ్రాంతులకు గురి చేస్తూ.. నియంతృత్వ పోకడలతో వ్యవహరిస్తూ వారి యొక్క స్వేచ్ఛ, హక్కులను కాలరాస్తున్నారు.

విద్యార్థులు రోజువారి ఆట పాటలలో స్వల్ప గాయాలు, ఇతర అనారోగ్యానికి గురైతే హెల్త్ సూపర్వైజర్ వారిని గాయాలైన చోట తాకకుండా ఇతర విద్యార్థులతో గాయానికి డ్రెస్సింగ్ చేయిస్తూ ఆమె విధుల్లో సమయపాలన లేకుండా అందుబాటులో లేకుండా..వేరే వారితో మందులు ఇవ్వాలని సూచిస్తూ వెంటనే వెళ్ళిపోతున్న ఆమెకు ప్రిన్సిపాల్ మద్దతుగా నిలుస్తున్నారు.

ఇంగ్లీష్ టీచర్ కు ఇతర బాధ్యతలు చెప్పకుండా క్లాస్ టీచర్ విధులు ఇవ్వకుండా ఆమెను సొంత పనులకు, డ్రైవర్ విధులకు, వ్యక్తిగత పనులకు ప్రిన్సిపాల్ వాడుకుంటూ ఉదయం మొదటి పీరియడ్ కు ఆలస్యంగా ఇద్దరు కలిసి డ్యూటీకి రావడం జరుగుతుంది. ఇంగ్లీష్ టీచర్ తో తరగతులు మాన్పించి ఆఫీస్ పనుల కోసం నల్గొండ కి తన వెంట తీసుకెళ్తున్నారు..

మాంసాహారం వడ్డించే రోజున ముందే ప్రత్యేక బకెట్లలో వండిన మాంసాహారం తీసుకొని, మిగిలింది టిఫిన్ డబ్బాలో నింపి ఆ పార్సిల్ ను ఇంటికి తీసుకెళ్తున్నారు..

మేక మాంసం డ్రెస్సింగ్ చేసిన తర్వాత తప్పుడు తూకం వేసి విద్యార్థులకు నష్టం కలిగేలా ప్రవర్తిస్తున్నాడు.. మేక వ్యాపారి నుండి కొనుగోలు చేసుకున్నట్లు కార్టింగ్ ఇస్తూ పచ్చి మాంసం ఫ్రిజ్ లో నిల్వ చేసుకొని సాయంత్రం ఇంటికి తీసుకెళ్తున్నాడు..



చిట్టి చేతులతో నడ్డి విరిగేలా ఊపిరి బిగబట్టి మోయలేనీ మోత బరువు తో బియ్యం , సరుకులు మోస్తున్న గురుకుల విద్యార్థులు నార్కట్పల్లి.

మాంసాహారం వడ్డించే రోజున విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్న భోజనం టైం ప్రకారం పెట్టకుండా సిబ్బంది తిన్న తర్వాత వడ్డిస్తున్నారు..

డార్మెంటరీ ఇతర పరిసరాలు విద్యార్థులతో శుభ్రం చేయిస్తూ.. వెట్టి చాకిరి చేయిస్తూ క్లీనింగ్ సిబ్బందికి సరిపడా కొలతల ప్రకారం డిటర్జెంట్ పౌడర్, సర్ఫ్, ఫినాయిల్, శుభ్రం చేసే పరికరాలు అయిన బ్రుం స్టిక్స్, చీపుర్లు, ఇవ్వకుండా టాయిలెట్స్, వంట సామాగ్రి ఇతర పరిసరాలు అపరిశుభ్రతకు కారణమవుతున్నారు..

నేరుగా ప్రిన్సిపాల్ కావాల్సిన డిటర్జెంట్ , సర్ఫ్ రోజువారిగా సరిపడా ఇవ్వకుండా వాటినే తక్కువ మోతాదులో తెస్తూ.. సిబ్బందిపై వాటితోనే సరిపెట్టుకోవాల్సిందని హుకుం జారీ చేస్తున్నారు. తక్కువ కొనుగోలు చేసుకుని ఎక్కువ బిల్లులు పెట్టుకుంటున్నారు..

విద్యార్థుల బోధన సామర్థ్యాలు, విద్యా సామర్థ్యాలు గాలికి వదిలేసి తప్పుడు బిల్లులతో విద్యార్థుల సొమ్ము లూటీ చేస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తూ ఎవరు ఏమి చేయలేరనే పొగరుతో విధుల ఉల్లంఘనకు పాల్పడుతున్నారు..

ప్రిన్సిపల్ గతంలో మూసి జూనియర్ కళాశాలలో విధులు దుర్వినియోగానికి, సమయపాలన ఉల్లంఘనలకు గురైనట్లుగా ఉన్నతాధికారులు నిర్ధారించి ఆమెను 11/7 /2022న సస్పెండ్ చేశారు.

ఆమె పలుకుబడి ఉపయోగించి ప్రిన్సిపల్ గా ప్రమోషన్ పొందారు. అయినా ఆమె వ్యవహార శైలి మార్చుకోకుండా పలు ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు.

ప్రిన్సిపల్ పై సర్వీస్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని చిన్నోజు శ్రీనివాసులు అభ్యర్థించారు... ఈ విషయంలో కలెక్టర్ మద్దతు ఎంతో ప్రశంసనీయం అవుతుంది.. వెనుకబడిన, అణగారిన వర్గాల విద్యా వికాసానికి, పురోగతికి గణనీయంగా దోహదపడుతుంది. అని కోరారు..

తమ అభ్యర్థన తో పాటు సంబంధిత సాంకేతిక ఆధారాలు కూడా జత చేశారు.. అంతేకాకుండా ఈ ఫిర్యాదు కాపీని తెలంగాణ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల సొసైటీ సెక్రటరీ లకు పంపించడం జరిగిందని కార్పొరేట్ విద్య నియంత్రణ జేఏసీ చైర్మన్, చెన్నోజు శ్రీనివాసులు తెలియజేశారు..

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.